Reg. No. 1118.
315421
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ✱ ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 23-7-42 ✱ No. 111

రాస్తాపువైపు జర్మనులబత్తిడి అధికమగుచున్నది

బ్రిటను తో సమాధానం

భారతీయులకు బ్రిటను కార్మికపక్షం విజ్ఞప్తి

వార్ధా తీర్మానం హానికరమగు సూచన

లండను, జూలై 22:—

నేడిక్కడ బ్రిటిషులేబరుపార్టీ జాతీయ కార్యసంఘసభ జరిగింది. ఆసభలో యీ రీతిగా వార్ధా తీర్మానము చేయబడెను.

"ఇండియాలో ప్రజల కన్నిసౌకర్యములను, ఇండియాకు స్వాతంత్ర్యమును, చేకూర్చవలెనని బ్రిటను లేబరుపార్టివారు ముఖ్యముగా కోరుతున్నారు గనక భారత రాజకీయనాయకులకున్నూ బ్రిటను దొరతనమువారికిన్నీ వెంటనే సంతృప్తికరమైన సమాధానము కలిగేలానుచేయుటకు మళ్ళీ ప్రయత్నములు జరుగవలెను"అనే తీర్మానము యిటీవల జరిగిన బ్రిటిషు లేబరుపార్టి వార్షిక సభలో ఆమోదించబడెను. ఈసభవారు ఆ రీతిగానే నేడు మళ్లీ భారతనాయకులనూ బ్రిటనుదొరతనమువారినీ కోరుతున్నారు.

వార్ధా తీర్మానము హానికరము

ఇపుడు కాంగ్రెసువారు ఇండియాలో మళ్ళీ సమష్టిసత్యాగ్రహమును ప్రారంభించి యడల ఇండియాలో మిత్రమండలివారి యుద్ధకార్యములకు మిక్కిలి గొప్పనిరోధము విధిగా కలుగుతుంది. ప్రపంచంలో అన్ని దేశాలకు స్వాతంత్ర్యముకలిగేలానుచేయుటకు మిత్రమండలివారు పోరాడుచున్నారు. ఇటువంటిసమయములో కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించుటకు నిశ్చయించుటవల్లనే రాజకీయములలో తమ బాధ్యతనుగుర్తించుటలేదని స్పష్టముగా తెలుస్తున్నది. వీరిలాగుచేస్తే ఇండియాకు యిటుపైన స్వాతంత్ర్యము కలగకపోవడమేగాక యితర దేశాలు స్వాతంత్ర్యమును బడయుటకుకూడా నిరోధము కలుగుతుంది.

అజాద్‌గారి అస్వస్థత

ఇంకా జ్వరమున్నది

లాహోరు, జూలై 22:—

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజాద్‌గారిని యీదినం ఒక డాక్టరు పరీక్షించి వారిదేహస్థితిలో నిన్నటికంటె మార్పేమీలేదని తెలిపెను. ఇంకా జ్వరమున్నది. మౌలానాగారు యీదినం పూర్తిగా విశ్రాంతి తీసుకొనిరి. వారిని చూడటానికి ఎవరికిని అనుమతి యివ్వలేదు.

సింధు కాంగ్రెసు నాయకులు లాహోరు ప్రయాణం

కరాచి, జూలై 22:—

సింధుప్రధాని ఖాన్ బహదూర్ అల్లాబక్ష్, రెవిన్యూమంత్రి త్రియన్. వజిరాని, అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ ఆర్. కె. సిద్ధ్వా, సింధు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ చోయిత్రాంగిద్వానీగార్లు యితరకార్యవర్గసభ్యులు రాష్ట్రపతి మౌలానా అజాద్‌గారి కోరికపై వారి కలిసికొనుటకు రేపు లాహోరుకు వెళ్లనున్నారు. కాంగ్రెసు అధ్యక్షునితో చర్చింపనుద్దేశించిన విషయాలను యీ వారే సింధురాష్ట్ర కాంగ్రెసు సంఘము, అసెంబ్లీ కాంగ్రెసు పార్టీలు ముందుగా చర్చించెను.

సింధుసమస్యను ఏ. ఐ. సి. సి. సమావేశంలోగా పరిష్కారం చేయదలచి మౌలానా అజాద్‌గారి వారి ఉదయం శ్రీ సిద్ధ్వాగారికి టెలిఫోనుద్వారా పై పని తొందరగా జరుగవలెనని తెలిపిరి.

వైస్రాయి కార్యవర్గము

సభ్యుల పోర్టుఫోలియోలలో మార్పు

న్యూఢిల్లీ, జూలై 22:—

వైస్రాయి కార్యసంఘమున ప్రస్తుతము విద్య ఆరోగ్యశాఖలు భూములశాఖ సభ్యులుగా నున్న శ్రీయన్. ఆర్. సర్కారుగారు జూలై 29 వ తేదీని సర్ రామస్వామి మొదల్యారునుండి వాణిజ్యశాఖ పోర్టుఫోలియో కైకొందురని తెలుస్తున్నది. అదేరోజున సర్ జోసెఫ్ బోరు ప్రయగారు విద్య, ఆరోగ్యశాఖలు భూముశాఖ వాణ్ణి పుచ్చుకొందురు. జూలై 31, ఆగస్టు 1 వ తేదీలందు యిక్కడ జరిగే ఎగ్జిక్యూటివ్ కౌన్సిలు సమావేశములు వ్యవసాయపరిశోధనసంఘపు కార్యవర్గసభలకు వారు అధ్యక్షులవలసినదని ఎంచబడుచున్నది.

ఫ్రీ ఫ్రెంచ్ సైనికులు

ఈజిప్టు యుద్ధంలో పాల్గొనుచున్న ఫ్రీ ఫ్రెంచ్ సైనికులు

కమ్యూనిస్టు పార్టీపై నిషేధపు టుత్తరువుల రద్దు

భారత ప్రభుత్వ ప్రకటన

యుద్ధప్రయత్నములలో సహాయం చేస్తామన్నందుకు ఫలితం నిర్బంధవిముక్తి నెమ్మదిగా జరుగును

కమ్యూనిస్టులకు మద్రాసు మేయరు హితము

భారతదేశంలోని కమ్యూనిస్టుపార్టీ మీదను, ఆ పత్రికలమీదను విధింపబడిన నిషేధపు టుత్తరువులను రద్దుజేయుచు నేడు భారత ప్రభుత్వము నొక ప్రకటన గావించిరి. ఈ ప్రకటన నేడే లండనులో గూడ జరిగెను.

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23:—

భారతప్రభుత్వమువారి క్రింది విధముగా ఒక ప్రకటన చేసిరి:—

భారతదేశంలోని కమ్యూనిస్టు పార్టీవారు చేస్తున్న ప్రకటనలబట్టిన్నీ, పార్టీసభ్యులకు పంపే తాఖీదులబట్టిన్నీ చూడగా వారి వైఖరిలో మార్పుసూచనలు గన్పించినవి. ఇప్పుడు జరుగుచున్న యుద్ధం ప్రజలకు సంబంధించినదనిన్నీ, ఇందులో భారతీయులు స్వాతంత్ర్య ప్రేమానురక్తిగల మిత్రమండలి దేశములతో నేకమై యీ యుద్ధంలో తోడ్పడుటం భారతీయులకు మంచిదనిన్నీ వారు నమ్ముకున్నారు. అట్లా నమ్ముకు యుద్ధప్రయత్నములలో సహకారం చేయుటకు తమ సర్వశక్తులను వినియోగించుటకు అవకాశంయిస్తే సిద్ధంగా ఉన్నట్టున్ను ఈ పార్టీవారు నిర్ణయించుకున్నారు. ఈ పార్టీసభ్యులకు నిరోధము లేమిన్నీ లేకుండ స్వేచ్ఛాచరణ స్వాతంత్ర్యము నిచ్చేయెడల ప్రజలకు యీయుద్ధములయొక్క అర్థమేమిటో తెలియజెప్పి తత్కారణమునకు శత్రునిరోధానికి తగ్గరీతిలో ప్రజలలో కుంచే చేసేటట్లున్ను, వారు తమ కార్యవిధానాన్ని ప్రకటించిరి. ఈ విధంగా వారు తమ ఉద్దేశాలను ప్రకటించటాన్ని భారత ప్రభుత్వంవారు హర్షిస్తూ ఆ ఉద్దేశాలను ఆచరణలో పెట్టటానికి సంపూర్ణావకాశాన్ని యివ్వవలెనని కోరుతున్నారు. అందుచేత ఆ పక్షం క్రమంగా న్యాయబద్ధమైందిగా పనిచేయటానికి వీలయ్యేట్లు కమ్యూనిస్టు పార్టీ మీద నున్న, ఆ పార్టీ పత్రికలకు "ది నేషనల్ ఫ్రంటు" "ది న్యూ లీడర్" అనే వాటిమీదను ఉన్న నిషేధపు టుత్తరువును తొలగించ నిశ్చయించుకొన్నారు.

కమ్యూనిస్టుల విడుదల

భారత ప్రభుత్వంవారున్నూ, రాష్ట్రీయ ప్రభుత్వములున్నూ యుద్ధ ప్రయత్నములలో సహాయం జేయగోరిన కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినవారిని కొందరిని నిర్బంధము నుంచి విడుదలచేసిరి. ఏర్పడిన నిరోధము లున్నతొలగించిరి. ఇకముందు మా కార్యవిధానాన్ని ఒక్కొక్కరి గుణవిశేషముల పరిశీలిస్తూ, క్రిమినలు కోర్టులు కేసు వేసినా దౌర్జన్యనేరాలతో సంబంధం లేకుంటే వారివిషయం గూడా ఆలోచిస్తూ, సత్వరంగా ఆచరణలో పెట్టెదరు.

ఈవిధంగా విడుదలైనవారు యుద్ధప్రయత్నాలలో హృదయపూర్వకంగా సంపూర్ణసహాయం జేయటానికి తమ స్వాతంత్ర్యాన్ని వినియోగిస్తారని భారత, రాష్ట్రీయప్రభుత్వములవారు విశ్వసిస్తున్నారు.

ప్రభుత్వోద్దేశం

లండను, జూలై 23:—

"ఇండియను కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని తొలగిస్తూ భారత ప్రభుత్వంచేసిన ప్రకటన ఇండియాలో లండనులోను గూడా ఒకేసారి ప్రకటింపబడినది. ఇండియాలోని పార్టీవారైనా సరే యుద్ధనిర్వహణానికి సహాయం చేస్తామంటే వారు స్వేచ్ఛగా తత్కార్యాచరణకు గడంగుటకు ఎట్టి నిరోధము లేకుండా చేయటమే భారత ప్రభుత్వోద్దేశమనిన్ని అంగుచేతనే భారతప్రభుత్వంవారు కమ్యూనిస్టుపార్టీపై నిషేధాన్ని తొలగించారనిన్ని రాయిటరుకు తెలిసింది. యుద్ధప్రయత్నాలలో సహకారం చేస్తారనే ఎటువంటి మరతులు లేకుండా నిర్బంధంనుంచి యీపార్టీవారిని వదలివేస్తున్నారు. దౌర్జన్య నేరాలుచేసినవారు మాత్రం యిందుచేరరు. భారత ప్రభుత్వ ప్రకటనలో తెలిపినట్లు అవి పరతే చాలమందిని వదలివేసిరి. కొత్తగా యెవరిమీదనైనా వారంట్లుజారీచేస్తే, వాటిని రద్దుచేసిరి.

పత్రికల ప్రకటన నిషేధం రద్దు

కలకత్తా, జూలై 22:—

బెంగాలుప్రభుత్వంవారు 1940 లో ఇండియాలోని కమ్యూనిస్టుపత్రికలను "నేషనలుఫ్రంటు" "న్యూయేజ్" అనే పత్రికలను నిషేధంపొందకులు గాని, ముద్రాపకులు గాని ప్రచురణకర్తలు గాని ప్రకటించరాదని విధింపబడిన నిషేధములను రద్దుజేస్తూ నేడొక ప్రకటన జేసిరి.

(3-వ పేజీ చూడుడు)

సోవియటు సైనికశ్రేణులను చీల్చ గొప్పప్రయత్నము

వరోనెజుప్రాంతమున రష్యను విజయములు

కుబిషేవులో విమానదాడి హెచ్చరికలు

మాస్కో, జూలై 22:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

జర్మను సేనాధిపతి యగు జనరల్ వాన్‌బక్ సేనకతట్టు నుండి కడు శీఘ్రముగా క్రొత్తసేనలను తెప్పించుకొని, కాకససుద్వార నూర్గమును రాస్టాఫ్‌మీదికిని, టాంబుల నిర్మాణానికు ప్రసిద్ధిగాంచిన వాల్గానదీతీర పట్టణమగు స్టాలిన్‌గ్రాడ్‌మీదికిని తీవ్రముగా పోటు గావించుచున్నాడు.

కాకససునూనైకై యుద్ధము ప్రారంభమైనది

మాస్కో, జూలై 23:—

రాస్టాఫ్‌కు తూర్పున 125 మైళ్ల దూరములోను, మిల్లూరోవో ఆగ్నేయమున 125 మైళ్ల దూరములోనునున్న జిమాలియన్ స్కయా వద్దకు జర్మనులు చేరినారు. ఇక యిట్లుండ రాస్టాఫ్ ఉత్తరమున 30 మైళ్ల దూరముననున్న సవోబర్ కౌసక్ వద్ద యుద్ధం జరుగుచున్నట్లు ప్రకటన వెలువడినది. ఈ పట్టణము డాన్ కౌజక్ పరగణాకు ముఖ్య పట్టణమైయున్నది. జిమాలియను స్కయా స్టాలిన్‌గ్రాడుకు ఆగ్నేయమున 115 మైళ్ళ దూరములోనున్నది. ఇప్పుడు యుద్ధము స్టాలిన్‌గ్రాడుకు 115 మైళ్లి దూరమున జరుగుచున్నదన్నమాట. కాకసుకొరకును, కాకసను నూనెకొరకును వాస్తవమైన యుద్ధ మిప్పుడు ప్రారంభమైనది.

నాజీల ఒత్తిడి అధికమగుచున్నది

మార్షల్ టిమొషెంకో సేనల సేనకతట్టును రక్షించుసేనలపై నాజీలబత్తిడి క్రమక్రమముగా హెచ్చుచున్నది. ఫిరంగిగుండ్లవర్షము కురిపించినమీదటను, డైవ్ బాంబర్లనుండి ఘోరముగా బాంబులు వేసినమీదటను, జర్మను సైనికదళములు రష్యావారి రక్షణ శ్రేణులను భేదింప ప్రయత్నించుచున్నవి. ఈ రెండునగరములమీదను గొప్పదాడులు జరుగుటకు మార్గము చక్కజేయబడుచున్నదనుట స్పష్టము. తన జీవితములోనే స్టాలిన్ రెండవమారు స్టాలిన్‌గ్రాడును రక్షించు సమస్య నెదుర్కొనవలసివచ్చినది. 1919సం॥లో జనరల్ డెనికిన్ స్టాలిన్‌గ్రాడుమీదికిరాగా, స్టాలిన్ ఆతని జయప్రదముగా నడ్డగించియుండెను.

జర్మను అధికారుల ప్రకటన

రాస్టాఫ్‌ప్రాంతములో రష్యాసేనల ప్రతిఘటన శిథిలమైనదనియు, డాన్ బేసిన్ నది తూర్పున తమసైన్యములు దిగుపడాన్ నదిని కొన్నిప్రదేశములలో దాటిరనియు నేడు జర్మనులు ప్రకటించిరి. ఏ ప్రదేశములవద్ద డాన్ నది దాటిరో జర్మనులు తెలుపలేదు.

జర్మను లింకను ముందుకు వచ్చుచున్నారు

మాస్కో, జూలై 23:—

దక్షిణమున జర్మనుల ఒత్తిడి హెచ్చుచున్నది. వారింకను ముందుకు వచ్చుచున్నారు. దక్షిణమున సమావేశమైయున్న జర్మను సేనలసంఖ్య యింకను హెచ్చినది. అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

రాస్టాఫ్‌కు 20 మైళ్ల దూరమున యుద్ధము

మాస్కో, జూలై 23:—

అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారులీ క్రిందిప్రకటన గావించిరి:—

జూలై 22 తేదీన, మన సైనికులు వరోనెజ్ ప్రాంతమునను జిమాలియన్ స్కయా ప్రాంతమునను, నోవోచర్‌కాస్కు ప్రాంతమునను శత్రువులతో పోరాడిరి. నోవోచర్‌కాస్కు రాస్టాఫ్‌కు 20 మైళ్లఉత్తరమున వరోనెజ్ - రాస్టాఫ్ రైల్వేమీద నున్నది. జిమాలియన్ స్కయా రాస్టాఫ్ ఈశాన్యమున 120 మైళ్ల దూరములో డాన్ నదిమీద నున్నది.

వరోషిలోవ్‌గ్రాడ్ వద్ద రష్యావారి ఉపసంహరణ

మాస్కో, జూలై 22:—

సోవియటు అధికారులీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

వొరోషిలోవ్‌గ్రాడ్ ఆగ్నేయమునమన సైనికులు శత్రువులపోటు నెదుర్కొని యుద్ధముచేసిరి. జనసంఖ్యలో హెచ్చుగానున్న శత్రువుల ఒత్తిడి విపరీతముకాగా, వాలప్రదేశములలో మనవారు వెనుకకుపోయి క్రొత్త స్థావరముల నేర్పరుచుకొనిరి. ఒక ప్రదేశములో జర్మను సైనికులు కొంతముందుకురాగలిగిరి. కాని శత్రుశ్రేణులయొక్కయు, మోటారు ఫిరంగులయొక్కయు సహాయముతో సోవియటుసైనికులు పార్శ్వమునుండి దాడిచేసి, వారిని నామరూపములు లేకుండ చేసిరి. జర్మనులకు ఒక పదాతిదళము, 19 టాంకులు, 68 లారీలు నష్టమయ్యెను. ఖురి యొక్క ప్రదేశములో నాల్గు జర్మనుటాంకులు, సైనికులతో నిండియున్న 7 లారీలు మన మందుగుండుమీద క్రేలిపోయెను.

వరోనెజ్ వద్ద జర్మనుల విజయములు

మాస్కో, జూలై 22:—

రాయిటర్ ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

వరోనెజ్ ప్రాంతములో డాన్ నది ఎగువనున్న ముఖ్యమైన వంతెన నన్నిటిని సోవియటు సైనికులు జర్మనులనుండి లాగుకొనిరి. వరోనెజ్ దక్షిణమున జర్మనులుకట్టిన వంతెన నామరూపములు లేకుండ చేయబడినది. డాన్-వరోనెజ్ నదులమధ్యనున్న లోయలో సోవియటుసైనికులు నిన్న యింకా కొంతమూరము ముందుకుపోయిరి. ప్రధాన జర్మనుసైన్యమునుండి వేరుపడిపోయి, ఈ ప్రదేశములోనున్న జర్మను సైనికులను సోవియటు సైనికులలోడించి ముందుకుపోయిరి. డాన్ నదిపైయున్న ముఖ్యమంతెవలలో రెండు నాశము గావింపబడెననియు, మూడవ దానిని సోవియట సైనికు లరికట్టెరనియు, నాల్గవది, పశ్చిమ తీరమునకు దాటి వెళ్లిన సోవియటు శతఘ్ని కలనుండి వలవడుచున్న అగ్నివర్షమునకు గురియగుచున్నదనియు రెడ్ స్టార్ పత్రికకు యుద్ధరంగమునుండి వార్తవచ్చినది. వారముక్రింట డాన్ నది పశ్చిమతీరమునుండి తూర్పు తీరమునకు జర్మనులు చేరవేసియుండిన కొప్ప రకం ఫిరంగులను యిప్పుడు వారు తొందర తొందరగా మరల పశ్చిమతీరమునకు లాగుకొనిపోవుచున్నారు.

జర్మనులు పశ్చిమతీరమునకు వెళ్లవలసినవారైరి

మాస్కో, జూలై 22:—

సోవియట్ వైమానిక పత్రికయగు రెడ్ స్టార్ నేడు ఈ క్రిందివిధముగా వ్రాసెను:—

వరోనెజ్ దక్షిణమున జర్మనులు తమ సేనలను డాన్ నది పశ్చిమభాగమునకు ఉపసంహరించుకొనవలసినవారైరి. వెనుకకు వెళ్లిపోవుచు వారు తాము వంతెనమీదుగా వెళ్లినో ఆ వంతెనను తగులబెట్టిరి. నగర వాయవ్యదిక్కున మన సైనికులు ఒక గ్రామమును పట్టుకొని ముందుకువెళ్లిరి. కొన్నాళ్ల క్రిందట మనవారు పట్టుకొన్న వంతెన లన్నియూ, మనవశమునకే యున్నవి. ఈ ప్రాంతమునందు మరియొక వంతెనపై మనవారు నిరంతరముగా అగ్నివర్షము కురిపించుచున్నారు. జర్మనులు ఈ వంతెనను

(4-వ పేజీచూడుడు)

యుద్ధఖైదీలు

మార్చుకొనుటకు బ్రిటను జపానుల ఒడంబడిక

1800 మంది స్వదేశాలకు పంపబడెదరు

లండను, జూలై 22:—

యుద్ధఖైదీలను మార్చుకొనువిషయములో జపాను గవర్నమెంటుతో ఒడంబడిక కుదిరినదని నేడు కామన్సుసభలో బ్రిటిషువిదేశాంగ మంత్రియగు యీడెనుగారు చెప్పిరి. మిత్రమండలి రాజ్యాలయొక్కయు బ్రిటిషువారి యొక్కయు 1800 మంది యుద్ధఖైదీలను జపానువారు విడుదలచేస్తే, జపానీయులను, సయామీయులను అగు 1800 ఖైదీలను బ్రిటిషువారు జపానువారికి ఒప్పగించెదరు.

ఉత్తరాఫ్రికా కాలనీల అభివృద్ధి

ఇటలీ-విషీ ఒడంబడిక

లండను, జూలై 22:—

ఉత్తరాఫ్రికాలోని తమ తమ కాలనీల (వలసరాజ్యములు) అభివృద్ధిలో పరస్పరం తోడ్పడుటకును, పారిశ్రామిక, వ్యవసాయక ఉత్పత్తిని హెచ్చుచేయుటకును, ఇటలీ, విషీఫ్రాన్సుల ఒడంబడిక సంతకంచేసుకొన్నవని ఇవాళ జర్మనురేడియో తెలిపినది.

పాపువా

ఉత్తరమున జపాను ఆక్రమణ

మోర్స్బీకి కొత్త ప్రమాదము:

లండను, జూలై 23:—

పాపువా ఉత్తరకోస్తాలో ఒకచోట జపానుసేన దిగినట్లు ఆస్ట్రేలియాలోని మిత్రమండలి ప్రధానకార్యాలయ ప్రకటన బయటపెట్టినది. (న్యూగినీ లంకకే పాపువా అని కూడ అంటారు.)

జపానుసేనలు 2 వేలదాకా దిగెను

లండను, జూలై 23:—

బర్మావద్ద జపానుసేనలు 1500 నుండి 2500 వరకు దిగినట్లు అంచనా వేసిరని తెలియుచున్నది. ఇందువలన మోర్స్బీకి క్రొత్త ప్రమాదమేర్పడినది. పాపువాను మొదటిసారి ఆక్రమించుటలో జపానీయులు మాకోయికుమార్గం ఉత్తర పరిహద్దును ఆక్రమించిరి. అందువల్ల దక్షిణముగా 125 మైళ్ల దూరములోనున్న మోర్స్బీరేవుటకు ప్రత్యక్షముగా మార్గమేర్పడినది.

రూజ్‌వెల్టుతో లిట్వినాఫ్ సంప్రదింపులు

రెండోరంగం తక్షణం ఏర్పరుప గోరెనా?

వాషింగ్టను, జూలై 22:—

సోవియటు రాయబారి లిట్వినాఫ్ ఇవాళ అధ్యక్షుడు రూజ్వెల్టును శ్వేతభవనమున చూచి మాట్లాడెను. ఆమాటలగురించి ఏమీ తెలపడానికి లిట్వినాఫ్ నిరాకరించెను. కాని రెండోరంగం గురించి చర్చించియుంటారని పరిశీలకులు అనుకుంటున్నారు.

"మేము ఏమి చర్చించామో మీకు చెప్పవీలులేదు", అని పత్రికా ప్రతినిధులతో లిట్వినాఫ్ అనెను.

తక్షణమే రెండోరంగం ఏర్పాటు చేయవలెనని లిట్వినాఫ్ రూజ్వెల్టుకు విజ్ఞప్తిచేస్తానని ఇవాళ పత్రికలలో ప్రచురింపబడిన వార్తల గురించి లిట్వినాఫ్‌ను అడగగా, ఆసంగతి నేను అధ్యక్షుని చూడకముందే ప్రచురింపబడినదని లిట్వినాఫ్ చెప్పెను.

ARPARPARPARPARPARPARPARPARPARPARPARPARPARP

డైమండ్ సైరన్సు

సింగిల్ టైప్

* దృఢమైన నిర్మాణము
* నిర్దుష్టమైన పరికరములు
* 5 మైళ్ల వరకు వినిపించును

సరసమైన ధరలు

మాన్యుఫాక్చరర్లు:—
ఆంధ్ర యింజనీరింగ్ కంపెనీ,
మెకానికల్ అండ్ ఎలెక్ట్రికల్
యింజనీర్లు, బెజవాడ.



ఇంకను ఏ. ఆర్. పి. పరికరములు, ఆయిల్ ఎక్కువపెట్టలు, బొగ్గుస్టోవ్ జనరేటర్లు, మిషన్ పనిముట్లు తయారుచేయుదుము.

ARPARPARPARPARPARPARPARPARPARPARPARPARPARP

బోరేటెడ్
టాల్కం పౌడరు
పోషణకు, అలంకారమునకు

పిల్లలకు కాటుపాక్కులు తదితర చర్మవ్యాధులు రాకుండ చేయును.

క్షౌరము చేసుకొన్న తర్వాత దీనిని వాడినచో హాయిగొల్పును నిర్మలమైన సువాసనగలది. క్రిమిసంహారిణి.

BENGAL CHEMICAL.,
CALCUTTA :: BOMBAY

మద్రాసుఏజంట్లు:-ఎస్. దేశాయిగౌండర్ & కంపెనీ, 17 క్లైవ్‌రోడ్, కీల్వాక్.

EDUCATIONAL

WANTED FOR THE TALUK High School, Tenali, a qualified Andhra Physical Training Instructor (Higher Grade) with Y. M. C. A., qualification, on Rs. 30-2/2-45. Apply before 1st August 1942.

P. VEERARAGHAVULU, Correspondent.

ప్రకటన

బర్మా కార్పొరేషన్ లిమిటెడ్ లోని ఉద్యోగులు, తమకు రావలసిన డబ్బు తీసికొనక పోయినను లేదా తమ లెక్కల పరిష్కారమునకు గాను ఇయింతి వరకు వ్రాసికొనక పోయినను, తమ పూర్తి పేర్లు, నెంబరు, డిపార్టుమెంటు, ప్రస్తుతపు పూర్తి తపాలా అడ్రస్సు, డబ్బు యేవిధముగా పంపవలసినది మొదలగు వివరములతో, బర్మా కార్పొరేషన్ లిమిటెడ్, పోస్టుబాక్సు 217, బొంబాయికి వ్రాసుకొనవలెను. రిజిస్ట్రేషను కార్డులు తగిలి లేదా తదితరముగా గుర్తుపట్టుటకు వీలగునట్టి ఆధారములను గాని పంపుకొనవలెను. ఇకముందు 2, ఫ్లైట్లీస్టేస్, కలకత్తాకు ఉత్తరప్రత్యుత్తరములు వ్రాయకూడదు.

కావలెను

ది జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, అజ్మీరు.

ప్రజాదరణ బొంది అభివృద్ధిజెందుచున్న, యీ స్వదేశీ భీమా సంస్థకు అనంతపూరు, కడప, కర్నూలు జిల్లాలలో ప్రత్యేక ప్రతినిధులు కావలెను. మంచి లాభదాయకమైన మార్గములు. ఇతర వివరములకు దిగువ అడ్రెసునకు వ్రాసుకొనుడు:- BRAHMA DATTA, B. Sc; LL. B., F. S. S. (Lond)., General Manager, Ajmer. లేక K. M. Ramachar, Organiser, Car St., Bellary.

నోటీసు

గురజాల డి॥ ము॥ కోర్టులో పెండింగు O. S. 921/40 E. P. 253/42

వాదులు: జింకా వెంకటనుబ్బారావువగైరాలు.
ప్రతివా: రామరాజు రాజేశ్వరావువగైరాలు.

ఈ నెంబరున శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర టూరింగు టాకీసు తాలూకు (1) 10 BHP Lister Oil Engine (2) 6 K. W 110 Volts జెనరేటరు (3) స్పీకర్ పికప్, ఫైరు పరికరములు వగైరా సినిమా సామాను కోర్టువారు వేలం వేయబడును. వేలం వాయిదా తి 17-8-42

దిడుగు గోపాలకృష్ణమూర్తి,
వాది తరపు ప్లీడరు.

ఆహ్వానము

రిజిస్టర్డు దేశీయవైద్యులపట్ల గవర్నమెంటువారు చూపుచున్న నిరాదరణను ప్రతిఘటించుటకు డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారి అధ్యక్షతన సెం. 153 పూనమల్లి హైరోడ్డు, కీల్పాకునందు ది 26-7-42 ఆదివారం 3 గం॥ దేశీయవైద్యులసభ జరుగును. దేశీయవైద్యులందరు యీసభయందు పాల్గొనగోరుచున్నాను. ప్రతినిధి రుసుము రు. 1/- డాక్టర్ యం. శివగిరిరావు-కార్యదర్శి సెం. 18, బాల్ఫర్ రోడ్డు, కీల్పాకు, మద్రాసు

గర్భ బహిష్టు

నివారణకు, దంపతి-సుఖ, పని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0 ప్రావము, సులభమయిన స్తనము 24 గం॥లలో పూర్తిప్రావము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకాదు తిరిగివ్వబడును. రిజిస్టర్డు మార్కు కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaigurl) Branch: 70, CORNWALLIS ST, Calcutta

ఆర్షరసాయనశాల, ముత్యాల.

ఆయుర్వేదౌషధములకు నిలయం

కేరళ కోల్‌టార్ సోప్ వ్యాధి క్రిములను సంహరించును

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥ ఏకాదశి
1942 సం॥ జూలై 24 శుక్రవారం
సూ॥ ఏ ప 10-55 అస్త॥ ఉ 6-28 జ్యేష్ఠ
రా 4-58 వర్జ్యం ప 11-43 మొ 1-18 వ.
సు॥ ద్వాదశి జూలై 25 శనివారం
తె॥ బ్రాహ్మ ప 8-29 మూ॥ రా 3-11 వర్జ్యం
రా॥ 1-42 మొ 3-11 వ.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 23 తేది గురువారము

కమ్యూనిస్టుల విడుదల

ప్రభుత్వమువారు మొట్టకేలకు ఈ దేశమునందలి కమ్యూనిస్టు పక్షమునైనను, ఆ పక్షపు పత్రికలనైనను ఆంక్షను తొలగించి కారాగారములందుంచబడినకమ్యూనిస్టుల వదలుటకు నిశ్చయించుకొని నందులకు అభినందింపవలసి యున్నది. ప్రభుత్వమువారాదియందు దస లిట్టి ఆంక్షను విధించియే యుండవలసినది గాదు. వాక్స్వాతంత్ర్యము, నాగరకప్రభుత్వములయందు మన్నింపబడవలసిన ప్రాథమిక హక్కుగ అన్ని దేశములయందును అంగీకరింపబడుచున్నది. కమ్యూనిస్టు పక్షము వారి సిద్ధాంతములు అధికారులకును, ప్రజలలో అధికభాగమునకును ఇష్టము గాకపోవచ్చును. కాని అంతమాత్రమున ఇతరుల అభిప్రాయములను అరికట్టుటకు ప్రయత్నించుట న్యాయముగాదు. అట్టి పద్ధతులవలన మానవవిజ్ఞానాభివృద్ధులకే ప్రతిబంధకములు గావచ్చును.

కాని, భారత ప్రభుత్వమువారిపుడు గావించిన యుత్తరువువలన వాక్స్వాతంత్ర్య సిద్ధాంతమును అంగీకరించిరని భావించుటకు అవకాశము కనుపింపదు. ప్రస్తుతమహాసంగ్రామము "ప్రజాయుద్ధ"మని కమ్యూనిస్టుపక్ష నాయకులు అంగీకరించి ప్రజలందరు నీ సంగ్రామమున ప్రభుత్వమునకు తోడ్పడవలెనని ప్రకటించుచుండిరి గనుకను, ఆ యుద్దేశములను ఆచరణయందు పెట్టుటకు అవకాశము వలెనని వారు కోరుచుండిరి కనుకను, పై ఆంక్షను తొలగించుచుంటిమని ప్రభుత్వమువారి సందర్భమున తమయుద్దేశములను స్పష్టముగ వెల్లడించి యుండిరి. ఈవిధానము ననుసరించి కారాగారములనుండి నదలిపెట్టబడిన కమ్యూనిస్టులు, ప్రభుత్వము వారి యుద్ధ ప్రయత్నములకు పూర్తిగ తోడ్పడదరనిగూడ ప్రభుత్వమువారు దృఢముగ విశ్వసించుచున్నారు. అందుచే, ఇతర విధములుగ కమ్యూనిస్టుపక్ష సిద్ధాంతములు యెడల ప్రభుత్వమైఖరి మారినదని తలచుట కాధారము గనుపింపదు.

ఈ విధముగ కారాగారవిముక్తి నంది బయటకువచ్చుచున్న కమ్యూనిస్టు ప్రముఖులు చాల క్లిష్టమగు సమస్యలనదుర్కొనవలసియున్నది. ఒకవత్సరము క్రింద హిట్లరు ఆక్రమ్మిగరమ్ గరష్యాపై బడువరకును, కమ్యూనిస్టుపక్ష నాయకులు ఈ యుద్ధమును ప్రజాసంగ్రామముగ పరిగణించి యుండలేదు. కాని సమయము సామ్రాజ్యతత్వమునకును-ఫాసిజమునకును జరుగుచున్న సంఘర్షణ యనియే పోరాడుచుండిరి. ఆక్సిసు దురాక్రమణల యెడల ద్వేషముగాని, రష్యాయెడల సానుభూతిగాని లేనివారీ దేశమున చాల అరుదు. ఆత్మరక్షణకొరకు రష్యా సాగించుచున్న అద్భుతమగు పోరాటము, ప్రపంచమందన్ని దేశములయందును ప్రశంసింపబడుచున్నది. కాని, రష్యా ఆక్సిసు యుద్ధమునందిగినంత మాత్రమున,—భారత దేశము సంబంధించినంతవరకు—సంగ్రామతత్వమునందు మార్పు గలిగెనని, ఈ దేశమునందెక్కువ మంది తలంచుట లేదు.

కమ్యూనిస్టు ప్రముఖులలో నొకరును, ప్రస్తుతము భారతప్రభుత్వ కార్మికసలహాధికారియు నగు ఆర్. ఎస్. నింబకర్ గారు ప్రభుత్వ చర్యను ప్రశంసించుచు, భారత స్వాతంత్ర్యముకొరకు గాంధిమహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభింపనున్న సమయమున, కమ్యూనిస్టులను వదలుట బాగుగ నున్నదనియు, కమ్యూనిస్టులకు లభించిన యీ స్వాతంత్ర్యమును, మహాత్ముని ఉద్యమమును నిరోధించుటకు నుపయోగింపవచ్చు ననియు నుడివిరి. కాని, మేయరు చక్కగ చెట్టి గారు హెచ్చరించినటులు, కమ్యూనిస్టు నాయకులు తమ అంతర్జాతీయ తత్వముతో బాటు జాతీయాదర్శములు గూడ మేళవించిననే తప్ప, ప్రజలలో పలుకుబడిని సంపాదించుట కష్టము. రష్యాయందలి ప్రజలు తమ జాతీయ స్వాతంత్ర్యము కొరకే పోరాడుచున్నారు. తమ స్వాతంత్ర్యమునకు భంగము గల్గనంతవరకు కమ్యూనిస్టురష్యా యుద్ధమున ప్రవేశింపలేదు. ఇతరులపోరాటములయందు తాను ప్రేలుపెట్ట దలచలేదని స్టాలిను పలుసారులు ప్రకటించెను. అట్టిచో, కమ్యూనిస్టు నాయకు లిప్పుడు వచ్చి, భారతజాతీయ స్వాతంత్ర్యము విషయము నిపుడుకట్టిపెట్టి, ప్రపంచమునందలి ఇతరజాతుల నుద్ధరించుటకు కదలిరండని ప్రజలను ఆహ్వానించుట "మీ పెళ్లి మాట్లాడుటుంచి పొరుగువారి పెళ్లికి పెళ్లుదము రండ"ని పిలచునట్లుండును. కమ్యూనిస్టు లంతటితో నూరకొనక, భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమమును ప్రతిఘటించుటకు గూడ ప్రయత్నించుచో, హాస్యాస్పదు లగుటయెగాక, వారిచర్యలు ప్రజాగర్హణకు గురియైనను ఆశ్చర్యముండదు. కమ్యూనిస్టు నాయకులు ఈ పరిస్థితులలో, భారతస్వాతంత్ర్య సాధనకును, మిత్రమండలి విజయమునకును గూడ అనువగు విధమున తమ శక్తులనుపయోగించెదరని ఆశింపవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

ఆంధ్రదేశంలో అనేక ప్రదేశాలలో కలరా వ్యాధి ప్రబలంగా వున్నట్టా, ప్రతిరోజూ పెక్కండ్రు ఈ జాడ్యానికి బలి అవుతూ వున్నట్టూ మా విలేఖరులు అంపినవార్తల వల్ల తెలుస్తూవుంది. ముఖ్యంగా కర్నూలు, బళ్లారి, నెల్లూరు జిల్లాలలో ఈ జాడ్యం బహుళంగా వ్యాపించి, విశేషమైన ప్రాణనష్టాన్ని కలిగిస్తూ వుంది.

* * *

ఒక్క కర్నూలు జిల్లాలోనే కర్నూలు, పత్తికొండ, నందికొట్కూరు, డోను, కోయిలకుంట్ల, శిరువెల్ల, నంద్యాలతాలూకాలన్నిట్లో గూడా చేరి మొత్తం బదారువందలమందిని ఈ వ్యాధి బలిగొన్నది. బళ్లారి పట్టణంలో మాత్రం 400 మందికి కలరా తగిలి మారింటికిపైగా గతించారు. నెల్లూరుకు యిరవైమైళ్ళ దూరంలోవున్న విడూరు అనే గ్రామంలో ఇరువారు 70 మందికి ఈ వ్యాధి తగిలింది. వారం రాజుల్లో ముప్ఫయిమంది మరణించారు.

* * *

మాకు వచ్చిన వార్తలనుబట్టి బస్తీల్లోకంటె ఈ జాడ్యం గ్రామాల్లోనే విరివిగా వ్యాప్తిచెందినట్టూ, మరణాల సంఖ్యకూడా గ్రామాదుల్లోనే అధికంగా వున్నట్టూ తెలుస్తున్నది. పట్నవాసాల్లో నీటి సరఫరాగాని, వైద్యసహాయంగానీ, తదితర సౌకర్యాలు గాని లభించడానికి యెక్కువ అవకాశాలు వుంటవి. పల్లెటూళ్లలో ఈసౌకర్యాలు తక్కువ. అందుచేత గ్రామాల్లో ఈజాడ్యం ఎక్కువ నుండని బలీయనుకోటంలో ఆశ్చర్యంలేదు. నీటిసదుపాయాలు లేకపోవటంవల్ల ఈవ్యాధి ఎక్కువగా ప్రబలిందని కర్నూలుజిల్లా ఆరోగ్యశాఖాధికారి ప్రకటించినట్టు కూడా తెలుస్తూవుంది.

* * *

ఆయా జిల్లాబోర్డు అధికారులు గాని, ప్రభుత్వంవారు గాని ఈ వ్యాధిని అణచివేయటానికి చేయదగిన ప్రయత్నం యావత్తూ చేసినట్టు కనపించదు. నీరు లేని గ్రామాదుల్లో బావులు త్రవ్వించి నీటి సౌకర్యం కలగజేయటమూ, వ్యాధిగ్రస్థుల చికిత్సకు ప్రత్యేకసదుపాయాలు ఏర్పాటు చేయటమూ, ప్రజలందరూ ఆరోగ్యవిధులను అనుసరించేట్టు చూడటమూ, ఈ వ్యాధి ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించకుండా వుండటానికి తగిన కట్టుబాట్లు చేయడం ఇవన్నీ జిల్లా అధికారులు వెంటనే నిర్వర్తించవలసిన బాధ్యతలు. ఇంతటనైనా ప్రభుత్వంవారీ విషయంలో శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాము.

* * *

మదరాసు కార్పొరేషను వుద్యోగస్థులకు ఆహారపదార్థాలు వగైరా చౌకగాలభించేట్టు చెయ్యటానికి గాను నగరంలో ఒక కిటోను ఏర్పాటు చేయవలెనంటూ కార్పొరేషనువారు మొన్నొక తీర్మానం ఆమోదించారు. ఆహారపదార్థాలు లభించకపోవటమూ, ఒకవేళ లభ్యమైనప్పటికీ చౌకధరలకు దొరకకపోవటమూ మదరాసులోనూ, ఇతర ముఖ్యపట్టణాల్లోకూడా ఈ రోజుల్లో సామాన్యంగా జరుగుతూవుంది. ముందు ముందిపరిస్థితులు మరింత విషమించే సూచనలుకూడా లేకపోలేదు.

* * *

కార్పొరేషను ఉద్యోగస్థులేగాక ఇతర పౌరులుకూడా ఈవిషయంలో చాలాయిబ్బందులపాలౌతున్నారు. అందుకనే బొంబాయి కార్పొరేషనువారు కోటి రూపాయిలు ఋణంచేసి, ఆ ద్రవ్యంతో పౌరులకు చౌకగా ఆహారసామగ్రి సరఫరాచేయటానికి తీర్మానించి, ఋణంచేయటానికి ప్రభుత్వంవారి అనుమతి కోరారు. మదరాసుప్రభుత్వంవారు కూడా అదేపద్ధతిని కార్పొరేషను ద్వారాగాని, మరోవిధంగా గాని మదరాసు పౌరులకు ఆహారపదార్థాలు వగైరా సరసమైన వెలలకు సరఫరాఅయ్యేయేర్పాట్లు చేయటం అవసరం.

బొంబయి ప్రభుత్వము ఉత్తరువు

బొంబయి, జూలై 23:—

బొంబయి ప్రభుత్వమువారు "నేమనలు గంటు" 'న్యూయేజి' పత్రికల ప్రకటనగూర్చిన నిషేధమును రద్దుజేసిరి. బొంబయి రాష్ట్రములో కమ్యూనిస్టుపార్టీ శాఖలు అక్రమసంఘములని 1934 భారతప్రభుత్వముచేసిన ఉత్తరువు ఆచరణలో ఉండదనియు ప్రకటించిరి.

మద్రాసు విశ్వవిద్యాలయం వైసుఛాన్సలరు

డా॥ లక్ష్మణస్వామి మొదలియారు తాత్కాలికనియామకం

మద్రాసు, జూలై 23:—

మద్రాసు విశ్వవిద్యాలయం సిండికేటు నిన్న మధ్యాహ్నం సమావేశమై వైసుఛాన్సలరును చాన్సలరుగారు నియమించువరకును డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు పని చేయునట్లు నియమించెను.

వైసు ఛాన్సలరు యెన్నిక యేర్పాటు గూడ చేసెను. ఆగస్టు 4 న యీ ఉద్యోగం ఖాళీఅయినట్లు ప్రకటింతురు. ఆగస్టు 14 న నామినేషన్లు, ఆరోజు 4-15 కు స్క్రూటినీ. ముగ్గురుగల పానెలు యేర్పాటు చేయగా ఛాన్సలరుగా రెవరినో ఒకరిని నియమింతురు. ఆసంఖ్యకుమించిన నామినేషన్లున్న ఎన్నిక జరుగును. 20 ఆగస్టున పోటీగల కౌగిలాలు సంపుదురు. సెప్టెంబరు 4 కు వాటినిరిగి పంపవలెను. ఆరోజే 4-15 గంటలకు వోట్ల లెక్కింపు జరుగును.

నెనెటుకాల విస్తీర్ణం

మద్రాసు సెనెటు సభ్యత్వము 1942 సెప్టెంబరు 30 వరకు ఆచరణలో నుండునట్లు ఛాన్సలరుగారు రుత్తరువు చేసిరి. సెనెటులో యేర్పడిన మూడు ఖాళీలుగూడా సెప్టెంబరు 30 వరకు ఆపుదలజేసిరి.

ఉద్యోగవార్తలు

మద్రాసు, జూలై 23:—

హోమ్. యం. ఇక్బాలు గారు విశాఖపట్నంజిల్లా కిష్టాగారు ఒక సెల శలహా సంగబడిరి.

జస్టిసుగారు ఐ. సి. యస్. గారు శలవు నుండి రాగానే తిరిగి ప్రభుత్వ రివిన్యూశాఖ కార్యదర్శిగ నియమింబడిరి.

అలామీన్ ప్రాంతమున మరల యుద్ధ విజృంభణము

టెలెలెయిసా కొండను బ్రిటిషువారు పట్టుకొనిరి

ఉభయపక్షముల టాంకుల విమానములమధ్య తీవ్రమగు పోరాటము

కెయిరో, జూలై 22:—

అలామీన్ ప్రాంతములో మరల యుద్ధము విజృంభించినది

ఉత్తరభాగమున టెలెలెయిసా కొండను బ్రిటిషువారు పూర్తిగా స్వాధీనపరచుకొనిరి. మధ్యభాగమున రువెయిసాట్ కొండ వడమటి భాగమునకు సమీపమున టాంకు యుద్ధములు జరిగెను.

యుద్ధము విమానములపోరాటముతో ప్రారంభమయ్యెను.

కెయిరో, జూలై 22:—

ఈజిప్టులో అలామీన్ ప్రాంతముయొక్క అన్నిభాగములలోను నేడు యుద్ధము చెలరేగెను.

ఉత్తరభాగములో టెలెలెయిసా బ్రిటిషువశమైనది

ఉత్తరభాగమున పడమరగా పురోగమనము సాగించి బ్రిటిషువారు టెలెలెయిసా కొండను పూర్తిగా స్వాధీనపరచుకొనిరి.

మధ్యభాగమున పోరాటము

రాయిటరుప్రత్యేకవిలేఖరివృత్తాంతము:-

"అలామీన్ ప్రాంత మధ్యభాగమున రువెయిసాట్ కొండయొక్క పడమటిభాగం వద్ద మంగళవారం రాత్రి టాంకుయుద్ధము ప్రారంభమయ్యెను. బ్రిటిషు టాంకులకు ముందుగానున్న బ్రిటిషు ఫిరంగులు అమోఘముగా పనిచేసెను. మంగళవారం రాత్రి బాగా ప్రొద్దుపోయిన తర్వాత యుద్ధము కొంచెము సద్దుమణిగెనుగాని బుధవారము ఉదయము మరల మొదలయ్యెను. అగ్రమునున్న బ్రిటిషు టాంకులు జర్మను టాంకులు ఒండొంటిని నుండ్లవర్షముతో ముంచియెత్తెను. ప్రధాన టాంకుదళములు తర్వాత పోరాటములోనికి దిగెను. ఎంతపోరాటము జరిగినను బ్రిటిషువారు బుధవారం మధ్యాహ్నమువరకు ఎక్కువదూరము ముందుకు పోయిరనుటకు వీలులేదు."

అలామీన్ ప్రాంత మధ్యభాగములో రెండు గంటల సేపు బ్రిటిషు వారి ఫిరంగిగుండ్లు కొండ లకుండి ప్రతి శబ్దించు చుండెనని అచ్చటనున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. "ప్రేలుడు కాంతులతో ఈఎడారి భూమి వెలిగిపోయినది. శత్రు కాల్బలముపై పోయి పడుచున్న యీ గుండ్ల దూకుడుకు భూమి అదరుట స్పష్టముగా అనుభవమగుచుండెను. న్యూజిలాండు దక్షిణాఫ్రికా సైనికులను, భారతీయసైనికులను ఎక్కడనున్నారో శత్రువు కనిపెట్టుటకు ముందే వారిలో కొందరు, శత్రుసేనలలో ప్రవేశించిరి. త్రేసరు గుండ్ల తెల్లటి కాంతులు కొండలదగ్గర దృగ్గోచర మగుచుండెను.

బ్రిటిషుటాంకులు, సప్లయి శకటములు కొల్లలుగా యుద్ధరంగమునకు సాగిపోవుచున్నవి.

రెండుగంటలసేపు ఫిరంగులతో యుద్ధము జరిగినతర్వాత ఫిరంగుల శబ్దము శాంతించెను. కాల్బలముల మధ్య పోరాటము మొదలుపెట్టెను. ఫిరంగిగుండ్ల భయంకర శబ్దమునకు బదులు కాల్బలములు విరివిగా ఉపయోగించుచున్న మర ఫిరంగిగుండ్ల చిటపట శబ్దములు వినవచ్చుచుండెను.

బ్రిటిషువారు కొంతదూరము పోగానే జర్మనులు అపరిమితమగు పట్టుదలతో అడ్డుపడిరి. టాంకులను విశేషముగా తెచ్చిరి. కాని బ్రిటిషుపక్ష సేనలు వెనకకు తగ్గలేదు. బుధవార ముదయము మరల తీవ్రయుద్ధము ప్రారంభమయ్యెను." అని రాయిటరు విలేఖరి పంపిన వృత్తాంతములో కలదు.

దక్షిణభాగము

అలామీన్ ప్రాంత దక్షిణభాగము గూడ యుద్ధ తీవ్రతను చవి చూచుచున్నది. శత్రుసేనలతిరుగుదాడులనలక్ష్యపెట్టకుండ బ్రిటిషు సేన కొంతదూరము ముందుకు చొచ్చుకొని పోగలిగెను.

శత్రువుస్థితి

అలామీన్ ప్రాంతంలో ఇరువిధంగా సుంగళవారము సాయంత్రము ప్రారంభమైనబ్రిటిషు విజృంభణము నెదుర్కొని బ్రిటిషుతత్సేనలను ఎట్టెనను వెనుకకు పెట్టివేయుటకు జర్మనులు సర్వమునకు తెగించిన సాహసముతో పోరాడుచున్నారు. దాడులకు తిరుగుదాడులకు విధివిరామము లేదు.

ఈ ప్రాంతముయొక్క మధ్య భాగమున టాంకుయుద్ధము ముమ్మరముగా నున్నదన్నంత మాత్రమున ఇతర భాగములలో టాంకుయుద్ధములు లేవని అనుకొనుట పొరపాటు.

యుద్ధరంగంలో బ్రిటిషు విమానసంరంభం

తీవ్రమగు విమానపోరాటములతో యుద్ధము ఆరంభమయ్యెను. మొదట గాలిదుమారములు చెలరేగె బ్రిటిషు వైమానికులదృష్టిని కప్పివేయజొచ్చెను. కాని కొంతసేపటికి అవిశ్రాంతంచినవి. అప్పుడు బ్రిటిషు బాంబరు, ఫైటరు, ఫైటరు బాంబరు విమానములు శత్రుసేనపై నిండుశక్తితో సంరంభము చూపెను.

శత్రువిమానములు దిగుటకు సమీపమున ఎల్‌డాబాలో గల స్థలములను బ్రిటిషు విమానములు ముందే ధ్వంసముచేయుటవల్ల శత్రువిమానములు ఎల్‌డాబాదలి ఇంకను నెనుకనున్న విమానాశ్రయములలో నెలకొని యున్నవి. ఐనను అచటినుండి అలామీన్ యుద్ధరంగమునకువచ్చి బ్రిటిషు విమానములతో పోరాటము పెట్టుకొనెను. బ్రిటిషు ఆస్ట్రేలియను సేనలను, దక్షిణాఫ్రికా సేనలను బ్రిటిషు విమానములు నడుపునవలె పూర్తిగా కప్పివేసి రక్షణయొసగుచున్నవి. బ్రిటిషు విమానముల బాంబుల వర్షమువల్లనే మంగళవారము రాత్రి బ్రిటిషు పురోగమనమున కవకాశమేర్పడెననుటలో అతిశయోక్తిలేదు. ఒక్క బ్రిటిషు బాంబరు విమానముకైనను దెబ్బతగులలేదు. అలామీన్ ప్రాంత మధ్యభాగములో ఘమారు వెయ్యి జర్మను మోటారు శకటములున్న స్థలములపైన బ్రిటిషువారి తేలిక బాంబరు విమానములు అతి శీఘ్రతాలములో బాంబుల మొత్తితములను క్రమ్మరించి శత్రువుకు భీతాహము దవించినవి. అప్పుడు బ్రిటిష్ వైమానికులు ఫోటోగ్రాఫులు తీయుటవల్ల వాటి మూలంగా శత్రువుకు కలిగిన ఘోరమును నష్టము విశదమగుచున్నది. శత్రువిమానముల జట్టు ఒకటి బ్రిటిషు విమానములజట్టుకు సమీపముగా పోవుట తటస్థించినను బ్రిటిషు విమానములు తాకుటకు సాహసించలేదు.

అలామీన్ ప్రాంత దక్షిణభాగమున నూరు జర్మను టాంకులు బాంబుఘాతములకు గురియైనవి. కనీసము ఇరువదియైనను నాశనమై యుండును.

ఒక్క జర్మను బాంబరు విమానమైనను తకసములో కనుపించలేదు. వారి చిన్న ఫైటరు విమానముల జట్లుమాత్రమే పని చేసెను.

బ్రిటిషు ప్రకటనలో ఇట్లు కలదు:—

"యుద్ధరంగములో రోజురోజంతయు శత్రుమోటారు శకటములపైన మా వైమానికులు బాంబులు కురిపించుచుండిరి. మధ్యభాగములో వెయ్యిజర్మనుటాంకులాకచోట వారికి కన్నులపండువుగా కనపించెను. ఉత్తరభాగమున కోస్తారోడుమీద సైనికులతో నిండిన లారీల సమూహములకూడ వీరిదృష్టిని ఆకర్షించినవి. దక్షిణ భాగమున కూడ శత్రుమోటారుశకటములనేకము ధ్వంసమైనవి."

బ్రిటిషువిమానములు అలామీన్ ప్రాంత యుద్ధరంగమునమాత్రమేకాక టోబ్రూకుపైన కూడ బాంబులువేసి వచ్చెను. సిడిబరానివద్ద ఒక శత్రువిమానమును సముద్రములో పడగొట్టెను.

కమ్యూనిస్టుల విడుదల

మదరాసుప్రభుత్వంవారు నేడు ప్రకటింతురు

మదరాసు, జులయి 23:—

ఇండియా ప్రభుత్వంవారు కమ్యూనిస్టుల నందరిని విడుదలచేయునట్లు ప్రకటించిన ప్రకారం, ఈ రాష్ట్రంలోవారిని విడుదల చేయుచు మదరాసు ప్రభుత్వంవారు నేడు ప్రకటింతురు.

పార్టీపై నిషేధం తొలగి పార్టీసభ్యులయిన కారణంచే నిర్బంధింపబడినవారందరు విడుదలచేయబడుదురు. కాని శిక్షలో నున్న తక్కినవారంపరి విషయం వేరుగ విచారింపబడి నిర్ణయింపబడును. కౌర్జన్య నేరములకు యితర కారణాలకు శిక్షింపబడినవారు తప్ప తక్కినవారంతా విడుదలచేయబడుదురు రని తెలియుచున్నది.

ఎ. ఎస్. కే. అయ్యంగారిని విడుదల చేయుచు నేడు ఉత్తరువులు చేయబడెను. సూర్యేగారిని విడువరని తెలియుచున్నది.

జాతీయోల్లంఘనం

'శుద్ధ అవ్యక్త మార్గం'

అ. భా. కాంగ్రెసు సంఘానికి గౌ॥ యన్. ఆర్. సర్కారుగారి హితము

న్యూఢిల్లీ, జూలై 22:—

గవర్నరు జెనరలు కార్యనిర్వాహక సంఘ సభ్యులైన గౌ॥ యన్. ఆర్. సర్కారుగారు కాంగ్రెసు వర్కింగుకమిటీ నిర్ణయం మీద ఒక ప్రకటనజేస్తూ అందిట్లుచెప్పిరి:—

"ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో కాంగ్రెసు వర్కింగుకమిటీ ఆవిధముగా తీర్మానముజేసి ఆ కార్యనిర్ధారణము నమలపరించుటలో న్యాయముగాని ధర్మముగాని నాకు కనిపించుటలేదు. అందువల్ల భారతదేశానికి హానికలుగుతుంది. యుద్ధానంతరం తప్పకుండా వచ్చేదానికోసం యిప్పుడే వస్తుందనే ఆశతో యీక్లిష్ట సమయంలో దేశాన్ని అల్లకల్లోలంలో కాంగ్రెసుదింపటం శుద్ధ తెలివితక్కువపని. భారతదేశచరిత్రలో అనే కక్లిష్టసమయము లేర్పడినప్పుడు కాంగ్రెసు అసమానవిజ్ఞతతో సరియైన నిర్ణయములనుకువచ్చి దేశమును నడిపెను. ఇప్పుడు దేశమును బ్రహ్మాండమైన ఆపదయెదుర్కొనియున్నది. ఈసమయములో వర్కింగు కమిటీ ప్రోత్సహించిన మార్గము ననుసరించిన యెడల యెటువంటి ఫలితము లేర్పడునో గ్రహించి అ. భా. కాం. సంఘము దేశమునకు సరియైన పంథాను నిర్ణయించి రానున్న భారత స్వాతంత్ర్యము భగ్నము గాకుండా, విజయమునకై మిత్రమండలి చేయు ప్రయత్నములకు భంగములగకుండా తోడ్పడెదరని విశ్వసించుచున్నాను.

అయినను 1940 లో గాంధిమహాత్ముడున్నూ, కాంగ్రెసున్నూ యీ యుద్ధసమయంలో నేవిధంగాను చీకాకు గలగజేయుమార్గము ననుసరించరని తీర్మానించుకొని యిపుడు తద్భిన్నంగా ప్రవర్తించుటానికి, ప్రత్యక్షంగా యెదురు తిరగటానికి యేమి కారణ మేర్పడ్డదో నాకు తెలియడంలేదు. 1940 నాటికన్న మన పరిస్థితి క్రిప్సు సూచనలతో సర్వవిధాలా బాగుపడ్డది. యుద్ధము మాత్రము తీవ్రపరిస్థితిలోకి వచ్చినది. ఇది మాత్రము కాంగ్రెసు అటువంటి మార్గము ననుసరించుటకు సమయముకాదు. ప్రజలీ యంశములను దెలుసుకొనవలెను. కాంగ్రెసు క్రిప్సు సూచనలను తిరస్కరించుకున్నట్లైతే నేడు భారతప్రభుత్వంలో భారతీయులదే రాజ్యమయ్యేది. భారతప్రభుత్వవిధానం మనయిష్టప్రకారం నడిచేది. గవర్నరు జెనరలు కున్న అధికారాలనన్నింటిని ప్రధానరాజకీయ పక్షాలే సాగించేవి.

కాంగ్రెసునాయకులు స్వాతంత్ర్యం నెంటనే వస్తేనేగాని యుద్ధప్రయత్నానికు ప్రజలలో ప్రోత్సాహం కలుగజేయ సాధ్యంకాదనెదరు. కాని దేశరక్షణకై ఉత్సాహంలుగజేయవచ్చును. అయితే యుద్ధం గెలవవలెనంటే మాత్రం బ్రిటిషు అమెరికా ప్రభుత్వాలసహాయం కావలెను. భారతదేశం ఒక్కటే యేమిన్నీ చేయలేదు. కాంగ్రెసు యీపద్ధతిననుసరిస్తే నైనా, రష్యాలకు సహాయముచేయునదెట్లు? యుద్ధానంతరం భారతదేశానికి స్వాతంత్ర్యం ఈయడానికి క్రిప్సు రాయబారంలోగూడా స్పష్టంచేసి తర్వాత సందేహించడాని కవకాశం లేదు. నేను 1916 నుంచిన్నీ భారత స్వాతంత్ర్యోద్యమంలో పనిచేసినవాడను. గాంధిమహాత్ముడంటే గౌరవం కలదు. కాంగ్రెసు నాయకత్వాన్నే దేశం ఎదురుచూస్తుంటుంది. అటువంటిపరిస్థితిలో తొందరపడి ఒక కార్యక్రమాన్ని అనుసరించుటట్లయితే చాలా దుష్ఫలితాలు గలుగవచ్చు.

జర్మనుల నష్టము

లండను, జూలై 23—

వరోనెజుకు దక్షిణముగా ఒక జవాకర మను ప్రదేశమునకై పోరాడుటలో జర్మనులు ఆరువేలమంది చనిపోయి రని మాస్కో రేడియో తెలుపుచున్నది.

నెరసిన వెండ్రుక లుండవు

రంగువేయుటవలన కాదు. నిరపాయకరమగు మా ఆయుర్వేద సువాసనూనె వెండ్రుకలకు సహజమైన నలుపురంగు శాశ్వతముగా చేకూర్చును. నమ్మకములేనివో డబ్బువాపసు గ్యారంటీ తీసుకొనుడు. కొద్దిగా నెరసినవారికి అనుకూలించు సీసా ఖరీదు రు 2/8/- అంతా నెరసినవారికి రు. 4/- ఆంగ్లమున వ్రాయుడు. మరా: మెడుకు, కండ్లకు టానిక్‌గా పనిచేయును.

SANKATHARAN OUSHADHALOY
No. 32 P. O. Katrisarai (Gaya.)

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

చల్లపల్లి యెస్టేటులో వ్యవసాయపు కూలీల సత్యాగ్రహము

పోలీసువారు చాలామంది పురుషులను స్త్రీలను అరెస్టు చేయుట

మచిలీపట్టణము, జూలై 22:—

"చల్లపల్లి ఎస్టేటులో మంగళాపురము గ్రామములో దౌర్జన్యముచేసి తమభూములను ఆక్రమించారని మాదిగ, మాత్రాసు కులముల వారిని 37 మందిని అరెస్టుచేశారన్నీ తరువాత వారి నందరిని జామీనుమీద వదిలారనిన్నీ యిటివరకు ప్రకటించబడెను. వీరందరు రైతుకూలీలు. వీరందరు మళ్లీ భూములలో ప్రవేశించకుండా చేయవలెనని చల్లపల్లి జమీందారుగారు అవనిగెడ్డ సబు మేజస్ట్రేటుకు వ్రాశారు. సబుమేజస్ట్రేటు ఆ గ్రామములో 144 వ సెక్షను అమలులో పెట్టాడు.

పోలీసు సర్కిలు యినస్పెక్టరున్నూ యిద్దరు సబుఇనస్పెక్టరులున్నూ కొంతమంది పోలీసు కనిస్టేబులున్నూ నిన్న మధ్యాహ్నము ఆ గ్రామమునకు వచ్చారు. వారు వెంటనే చంద్రరాజేశ్వరరావు అనే అతనిని అరెస్టుచేశారు. ఇతనిని అరెస్టుచేయుటకు దొరతనమువారి దివర కొకసారి వారంటును పంపారుగాని మళ్లీ వారు దానిని రద్దుచేశారు. నిన్న మధ్యాహ్నము పోలీసువారా గ్రామములో కొల్లి ప్రత్యేకాత్మ అనే అతనిని కూడా అరెస్టు చేశారు.

నిన్న సాయంకాలము ఆ భూములలో 52 మందిని అరెస్టుచేశారు. వారిలో కృష్ణాజిల్లా వ్యవసాయ కూలీలసంఘము ప్రధాన కార్యదర్శి గుంటూరు బాపనయ్య, కృష్ణాజిల్లా రైతుసంఘము సంయుక్తకార్యదర్శి కొల్లి సీతారామయ్య గారలను 9 మంది స్త్రీలను వకబిడ్డ కూడా కలరు.

ఆభూములను నాగళ్లతో దున్నబోతే వీరందరు నాగళ్లకు అడ్డంగాపడుకొని సత్యాగ్రహం చేశారు. అందువల్ల పోలీసువారు వీరిని అరెస్టుచేశారు. సత్యాగ్రహం యింకా జరుగుతూనే వుంది అని ఆ గ్రామమునుంచి సేకరించిన వార్త వచ్చింది. (స్వ. వి.)

మద్రాసు హైకోర్టు సెషన్సు

ఆగస్టు 3 వ తేదీ ప్రారంభం

చెన్నపురి, జూలై 22:—

మద్రాసు హైకోర్టు సెషన్సు ఆగస్టు 3 వ తేదీనుంచి ప్రారంభమగును. న్యా॥ కుప్పుస్వామయ్య గారు అధ్యక్షత వహిస్తారు. కాలెండరులోని 10 కేసులలో 3 హత్యా నేరమునకు సంబంధించినవి. మిగిలినవి దొంగతనము, మోసపు నేరమునకు సంబంధించినవి.

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా బిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గవర్నమెంటు రిజిస్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యటి" గవర్నమెంటు రిజిస్టర్డు గర్భమురాదు. ఆరోగ్యమును, చెరపక నడమ ప్రసవమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తొట్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta
Phone South 308.

ఆకసము
ఆక్రమించి
గెల్పొందుడు!
గవర్నరు
యుద్ధనిధికి
చందా నొసంగి
విమానములను
అధికముగా
చేర్పించుడు!

మద్రాసు హైకోర్టు:

ట్రాన్సుఫరు పిటిషను కొట్టివేశారు

పిటిషనరు వైఖరిపై రిమార్కులు

(న్యా॥ హార్విల్)

చెన్నపురి, జూలై 21:—

న్యాయమూర్తి ట్రాన్సుఫరు పిటిషను నొకదానిని కొట్టివేస్తూ, 'ఈరకం పిటిషనుకు అనుమతి నిస్తే, మేజస్ట్రీటులు, జడ్జీలు, ప్రజాహితజీవనంలో పాల్గొనరాదని ప్రోత్సహించిన ట్లౌతుంది. ఇది పిటిషనరుతప్పుకాని మేజస్ట్రీటుది కాదు' అని చెప్పారు.

విశాఖపట్టణంలో చోడవరం వాస్తవ్యులు జి. నారాయణమ్మ, మరి నల్గురిపై అమీన్ ధర్మవిధిని నిర్వర్తించుటలో అడ్డినారను నేరము కెకందుక్లాసు తాలూకా మేజస్ట్రీటు ఎదుట కృష్ణచెట్టి అనునాయన దాఖలుచేసెను. అతడు మేజస్ట్రీటుతో యుద్ధనిధి ప్రోగుచేయు సందర్భమున చాలా జోష్టిగా తిరుగుచుండెననియు అతడు వార్ కమిటీ మెంబరనియు, డబ్బుగల సావుకారనియు, తమకు న్యాయము జరుగదనియు, పిటిషనర్లు దాఖలుచేసుకొన్న పిటిషనును నర్సిపటాం జాయింటు మేజస్ట్రీటు కొట్టివేశారు. హైకోర్టులో పిటిషనర్లు పిటిషను దానిపై దాఖలుచేయగ ట్రయలు మేజస్ట్రీటు దగ్గరనుంచి రిపోర్టు వచ్చాక ఉభయపాదముల విన్న మీదట న్యాయమూర్తి పిటిషనును కొట్టివేశారు.

శ్రీ కస్తూరి శేషగిరిరావు పిటిషనరు తరపునను, క్రౌన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదించారు.

సర్ విజయాగారి రాయలసీమపర్యటన

ఆగస్టు 10 వ తేదీ తరువాత వరకు వాయిదావేయబడుట

బెనారెసు, జూలై 22:—

విజయనగరం మహారాజకుమార్ సర్ విజయాగారిట్లు వ్రాస్తున్నారు:—

రాయలసీమఅంతటను కలరావ్యాధి వ్యాపించియున్నదనియు రాయలసీమలో పర్యటనను వాయిదావేయవలెననియు కోరుతూ శ్రీ కే. కోటిరెడ్డిగారు తంతిపంపిరి. పర్యటన జూలై 29 వ తేదీని ప్రారంభించవచ్చునని శ్రీ అనంతశయన అయ్యంగారు సూచించిరి. నాయకులు చాలామంది బొంబాయిలో జరిగే ఏ. ఐ. సి. సి. సభకు వెళ్లెదరు గనుక రాయలసీమ పర్యటనను ఆగస్టు 10 వ తేదీ తరువాత యే రోజైననూ ప్రారంభించవచ్చునని ఆంధ్రమహాసభ కొత్త కార్యదర్శి శ్రీ టేకుమళ్ల రామచంద్రరావుగారు సూచించియున్నారు. ఏ. ఐ. సి. సి. సభకు హాజరగుటకు నాకు అవకాశము కలుగును. కావున నేను యీసూచనను సంతోషముగా అంగీకరించి నాపర్యటనను వాయిదా వేస్తున్నాను. ఏ. ఐ. సి. సి. సభలో శ్రీ ప్రకాశం, శ్రీ కళా వెంకట్రావుగార్లను రాయలసీమ స్నేహితులను కలిసికొనగల అవకాశం కూడా దొరకును. అప్పటికి బహుశా కలరావ్యాధి తగ్గిపోగలదనే నమ్మకంతో ఇతర జిల్లాల పర్యటనములో చిత్తూరును కూడా చేర్చమని నేను శ్రీ అనంతశయనమయ్యంగారికి తంతి యిచ్చాను.

అత్యధికమగు నౌకానష్టాలు

ఓడల నిర్మాణంవల్ల లోటుపూర్తి అగుచున్నది

వాషింగ్టన్, జూలై 22:—

యుద్ధం ప్రారంభమైనదాదిగా జూలై 12-వ తేదీతో ప్రారంభమైన వారంలోనే రికార్డుకానట్టం కలిగినదని నౌకాసరిపాలనాశాఖ ప్రకటిస్తున్నది.

అక్షరాజ్యాలవారు ముంచుతున్న నావల రేటుకంటె అమెరికా బ్రిటను శాలందు నిర్మాణమగుచున్న నావల రేటు ఎక్కువైయున్నది. యుద్ధనిర్వహణానికి మిక్కిలి ఆవశ్యకమగు సామానులే యిటీమీదట నావలలో రవాణా గావింపబడునని తెలుపబడుచున్నది.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

1941 సం॥ డిశంబరు 31వ తేదీతో అంతమైన సంవత్సరమున కంపెనీ వ్యాపారాభివృద్ధివివరాలను డైరెక్టర్లు తమ 67-వ వార్షిక నివేదికలో యీక్రిందిరీతిని తెలిపియున్నారు ఈ సంవత్సరంలో కొత్త వ్యాపారంక్రింద రూ 11,63,11,708 భీమాచేయుటకు 53628 దరఖాస్తులు అందెను. దాదాపు రూ 81¾ లక్షల మొత్తమును భీమాచేస్తూ 37067 పాలసీలు అంగీకరింపబడెను. నిరుడు రూ 748¾ లక్షలకు వ్యాపారం జరిగియుండెను.

రూ 17210790-12-1 లకు క్లెయిములు అందెను. సంవత్సరాంతమున జీవితభీమానిధి రూ 296936988-8-4 మొత్తమైయుండెను.

మ్యునిసిపలు అధ్యక్షులు, జిల్లాబోర్డు అధ్యక్షుల సభ

మద్రాసు, జూలై 21:—

చెన్నరాజధానిలోని మ్యునిసిపలు అధ్యక్షుల యొక్కయు, ఉపాధ్యక్షులయొక్కయు, కమిషనర్లయొక్కయు, జిల్లాబోర్డు అధ్యక్షులయొక్కయు సమావేశము జూలై 24, 25 తేదీలలో మద్రాసు కార్పొరేషను భవనములందు జరుగును. మద్రాసు మేయరుగా రధ్యక్షత వహింతురు. శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారు సభ్యులకు స్వాగత మొసంగెదరు. సభ 24 వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభమగును.

రిజిస్ట్రారుల మార్పు

మదరాసు, జూలై 22:—

ఎ. చల్లస్వామిగారు, దక్షిణఆర్కాటుజిల్లా రిజిస్ట్రారు చిత్తూరు - కడపజిల్లా రిజిస్ట్రారుగ మార్చబడిరి.

అక్కడనున్న డబ్ల్యు. వెంకటస్వామిగారు విశాఖపట్నం జిల్లాకు మార్చబడిరి. అక్కడనున్న ఇక్బాలసాహేబుగారు శేలవొసంగబడిరి.

రాకపోకలు

మదరాసు, జూలై 22:—

ఎం. స్లేడుగారు ఐ. సి. ఎస్. సెంట్రలు రిలేన్యూబోర్డుసభ్యులు నేడుదయం బొంబాయి పోయిరి.

వి. ఎస్. రామస్వామి శాస్త్రిగారు, నేడు బెంగుళూరునుండి, ఎ. ఎ. హాల్సగారు బొంబాయినుండి నేడుదయం వచ్చిరి.

రా॥ సా॥ ఫెడ్. కృష్ణమూర్తిగారు, రిజిస్ట్రేషను ఇన్‌స్పెక్టరు జనరలు నేడుదయం బెజవాడనుంచి పోయిరి.

వ॥ గో॥ జిల్లా దేశీయవైద్యుల సభ

జిల్లా సమ్మేళన స్థాపన

తణుకు, జూలై 20:—

పశ్చిమగోదావరిజిల్లా రిజిష్టర్డు దేశీయ వైద్యుల సమావేశము 19 7-42 మధ్యాహ్నం శ్రీయుత మలపాక రామమూర్తిగారి చికిత్సాలయమందు జరుపబడినది. సభకు డా॥ ద్రోణంరాజు లక్ష్మీపతిగారు అధ్యక్షత వహించిరి.

ప్రభుత్వమువారు దేశీయవైద్యుల రిజిష్ట్రేషన్ విషయంలో చేయుమార్పులకు అసమ్మతి తెలుపుచూ ఏకగ్రీవంగా యీ సభవారు తీర్మానమును చేసిరి. పశ్చిమగోదావరిజిల్లా దేశీయవైద్య సమ్మేళన మను పేరున సంఘమొకటి స్థాపింపబడి అందు కార్యనిర్వాహక వర్గ మీదిగువ రీతిని ఎన్నుకొనబడెను.

1. శ్రీయుత మండవిల్లి వరహాశాస్త్రిగారు (అధ్యక్షులు) 2. మలపాక రామమూర్తిగారు (ప్రధాన కార్యదర్శి) 3. చిట్టి ఎర్రన్నశాస్త్రి (సహాయ కార్యదర్శి) 4. పి. సాంబమూర్తి, 5. సంపర శేషగిరిరావు, 6. పి. పదాశివరావు, 7. వి. వి. కృష్ణమూర్తి, 8. పి సత్యనారాయణగార్లు సభ్యులు. అధ్యక్షులకు అభిమానులకు అభివందనములతో సభ ముగించబడెను. (ఒ.వి.)

కమ్యూనిస్టులు - ప్రభుత్వం ఉత్తరువు

(1-వ పేజి తరువాయి)

"పుణ్యకాలమెంతో గడచినది"

సి. ఆర్. విమర్శ

మద్రాసు, జూలై 23:—

భారత ప్రభుత్వ నిర్బంధంమీద సి. రాజగోపాలాచారిగారి నడుగగా యిట్లు చెప్పిరి.

"పుణ్యకాల మెంతో అప్పుడే గడచిపోయింది. రాష్ట్రీయప్రభుత్వములు యిప్పటికైనా ఆలస్యంచేయక ధైర్యంతో త్వరగా విడుదలలను జరిపించవలెను. యుద్ధసమయంలో శాంతిసమయంలో పలె అనుమానాలకు తావుండరాదు. యుద్ధంలో పోట్లాడే సిపాయియం దెటువంటి నమ్మకమంటుందో అట్లాంటిదే తమ ఆదరాలలోనం పోరాడు స్త్రీ పురుషులయందుగూడా ఉంచవలెను.

ఇండియాలోని కమ్యూనిస్టుపార్టీ, కేవలం సరిపడని వారివల్లగూడా యుద్ధపరాక్రమము నందు ప్రేమాదరములబడసిన పెద్ద కమ్యూనిస్టురాజ్యము రష్యా పక్షాన ఉన్నందుకు గర్వపడదగియున్నది. ఇప్పుడీపక్షమునందు ప్రభుత్వమువారు విశ్వాసముంచుట యెంతయు యుక్తముగ నున్నది ఆపార్టీవారెన్నో అవరోధములు నెదుర్కొనవలసి వచ్చినను వారికిలభించినంత శక్తి, శ్వాసము కలవు.

శ్రీ యస్. యం. జోషీ

బొంబాయి, జులై 22:—

యస్. యం. జోషీగారు (సెంట్రలు యం. యల్. ఎ.) భారతప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపైని నిషేధం తొలగించటం బాగున్నదంటూ యీ పనిఎప్పుడో చేసివుండవలసినదనిరి. అయితే వారిని నెమ్మదిగా నిర్బంధం నుంచి విడుదలజేస్తా మనటంచూస్తే యింకను అవిశ్వాసనూచన గనిపించుచున్నది. భారత ప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాలు గూడా యెట్టిషరతులు లేకుండా కమ్యూనిస్టు లందరిని విడుదలచేయటం ధర్మం అని చెప్పిరి.

శ్రీ ఆర్. యస్. నింబ్కరు

"గాంధిగారు సత్యాగ్రహం ప్రారంభించబోయే సమయంలో కమ్యూనిస్టులపై నిషేధం తొలగించటం సకాలంలో వచ్చింది. కమ్యూనిస్టులకు స్వాతంత్ర్యం యివ్వటంవల్ల గాంధిగారు యెటుగాని ఈసమయంలో తలపెట్టిన ఉద్యమాన్ని కొంతవరకు ఆపవచ్చు. ఆవుద్యమమే సాగితే మనమందరము యేకమై యుద్ధప్రయత్నాలలో పనిచేదామనుకున్న దానికి భంగంకలుగుతుంది" అని ఇండియా ప్రభుత్వం కార్మిక సలహాదారు ఆర్. యస్. నింబ్కరుగారు చెప్పిరి.

"జాతీయభావ ప్రబోధం ముఖ్యం"

శ్రీ వి. చక్కరై చెట్టియారుగారు

మద్రాసు, జూలై 23:—

మద్రాసు కార్పొరేషను మేయరు, కార్మికప్రముఖ నాయకులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధమును తొలగించుటతో వారు ప్రజలలో యీ దేశక్షేమమునకు ముఖ్యమను మార్గమున ప్రచారము జేయగల్గుదురని చెప్పిరి. "కమ్యూనిస్టుపార్టీ వైఖరి భారతజాతీయ ప్రవృద్ధికి దోహదముగ నుండదని కొన్ని రాజకీయపక్షములం దభిప్రాయము గలదు. జర్మనులకు ప్రతిగా రష్యనులకును, ఫాసిస్టులకు ప్రతిగా కమ్యూనిస్టులకును దోడ్పడుటయే యీ పక్షముయొక్క ఉద్దేశమనెదరు. అందుచేత కమ్యూనిస్టుపార్టీ ఫాసిజం అంటే ద్వేషాన్ని ప్రకటించుటమేగాకుండా జాతీయాభిమానాన్ని గనుబరచకపోతే ప్రజాసామాన్యమునందు వారికి పలుకుబడి యేమిన్నీ వుండదు. మన దేశంలో అన్నిపక్షములవారును ఫాసిస్టు రాజ్యముల అపజయమునే కోరుచున్నవి. అంతేగాకుండా భారతదేశము మిత్రమండలితోజేరి' యితరదేశములవలెనే తమహక్కులను న్యాయమైన వానిని రక్షించుకొనగోరుచున్నది. అందుచేత కమ్యూనిస్టులు రష్యా జాతీయపక్షముగ భావించుకొనక భారతజాతీయపక్షముగా వ్యవహరించవలెను. ఈ విషయము లటుండ కమ్యూనిస్టులు యుద్ధానంతరము సాంఘిక ఆర్థిక పునర్నిర్మాణమటుల జరుగవలెనో అందుకు తమప్రచారము జేసుకొనుటకుగూడా స్వాతంత్ర్యము గల్గినందుకు సంతోషమగుచున్నది" అని శ్రీ చక్కరయ్యగారు చెప్పిరి.

శ్రీ జమ్నాదాసు మెహతా

శ్రీ జమ్నాదాసు మెహతాగారు (సెంట్రలు యం. యల్. ఎ) (ఇండియను లేబరు ఫెడరేషను, ఆల్ ఇండియా రైల్వేమెన్సు ఫెడరేషను అధ్యక్షులు) కమ్యూనిస్టు నిషేధమును తొలగించినందుకు సంతోషమును దెల్పుచు ఫాసిస్టురాజ్యముల నెదుర్కొని పరస్పరరక్షణకునై చర్చిలు, స్టాలినుగారలు మిత్రులుగాగల్గినపుడు యీ దేశంలో భారతప్రభుత్వంవారు కమ్యూనిస్టుల సహకారము నేల ఆశించరాదనుచున్నారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 23:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిలోపప్పు ఆఫీసురకం	46-8-0	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)		
నెల చెక్కురకం	97-0-0	98-0-0
ఎక్సు సెల్లర్	100-0-0	101-0-0
పెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి		12-10-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు సెల్లరు		
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		180-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.	
నెల్లికుప్పం	32-2-9
మదరాసు ధర	34-2-9
"సక్రి"	37-4-9
"మాండియా"	36-12-9
"మోతిపూరు"	37-9-9
"కాన్‌పూరు" (గొట్టెమూర్కు)	37-2-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 23:—	12-30 గం॥	
పవరను 1-కి (భోకుభర)	39-0-0	
పవరను 1-కి (చిల్లరధర)	39-1-0	
మింటుబార్ గోల్డు తులా 1-కి (రెడి)	51-13-0	
,, ,, (వాయి)	51-15-0	
గోల్డుమూసా తులము 1-కి	51-7-0	
సీమవెండి తులము 100-కి (రెడి)	85-0-0	
వెండి ,, (వాయి)	84-2-0	
వెండి తులం 1-కి	0-13-9	

ధాన్యపు ధరలు

మదరాసు, జూలై 23:—

కందిపప్పు (195 పౌ) కాన్పూరు		
,, ,,	20-8-9	21-0-9
కందిపప్పు (ఆగ్రా) 195	22-4-9	22-8-9
పంజాబు సెనగలు 205	20-8-9	21-8-9
,, సెనగపప్పు 205	20-12-9	20-14-9
హిందుస్తాన్ సెనగలు 200	18-4-9	18-8-9
,, సెనగపప్పు 205	20-4-9	20-6-9
బ్లీమరు మైదాపిండి 196	25-2-9	25-4-9
తాళంచెవి మార్కు		
తెల్లనిపిండి 196	23-14-9	24-0-9
కందులు 215 పౌ	19-4-9	19-8-9
ఉద్దులు (205 పౌ)	18-0-9	18-8-9
పచాణి (200 పౌ)	18-0-9	19-0-9

యూరపుదేశపు శాస్త్రజ్ఞుల గొప్ప పరిశోధన

వి. యం. ఆపరేటస్

పది క్షణములలో ఉక్కువంటి సత్తువ చేకూరును. యీ వి. యం. ఆపరేటస్‌ను ధరించినచో రక్తనాళములు పది క్షణములలో చక్కబడును. కొలది రోజులలోనే బలము చేహార్చును. యూరపులో వేలకొలది జనులు తమ జవసత్తువలను తిరిగి పొంది, జీవితమును ఆనందముగ గడుపుచుండిరి. అపాయకరమైన ఔషధములను సేవించి యింకను నిస్సత్తువచే బాధపడుచుండిన యీ వి. యం. ఆపరేటస్‌ను తుది సారి వాడిచూడుడు. ప్రశస్తమైన, యూరపులో చేయబడిన ఆపరేటస్ రు. 9/- (10 సం॥ములు గ్యారంటీ) రెండవ రకము రు. 6/-(పోస్టేజి అదనము.)

ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు రహస్యముగా నుంచబడును.

UNIVERSAL TRADING AGENCY (A. P. M.) AMRITSAR.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములనువ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
టెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

మహాఖండార్థకలేహ్యం 6.
అతీర్ణము పైత్యము వాంతులు మొ॥వాటిని హరించి తీర్ణశక్తినికలిగించును. 15తు॥డబ్బి రు 1
వి. పి. రు 0-7-0 పి. శ. ఏ. అందు కంపెనీ
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

జ్ఞాపకార్థము మాత్రమే...

మీకు బాగా తెలిసియున్న ప్రస్తుత పరిస్థితుల వలన మీ అభిమాన బిస్కట్లును, మేము యిపుడు ఇండియాకు పంపుటకు వీలులేకుండ పోయినది ... మధ్యాహ్నము టీతో సేవించు బిస్కట్లు, పలురకముల క్రీములు — గోల్డెన్ సఫ్ — క్రీం క్రేకర్ — గ్లాక్సో — కరకరలాడు విటా వీట్ రొట్టె. యేదెట్లున్నను, విజయము చేకూరిన తదుపరి, పాపులకు, బజారులకు ఈ ప్రఖ్యాతమైన యింగ్లీషు బిస్కట్లను సరఫరాచేయుదుము — అంత దనుక — జ్ఞాపకముంచుకొనుడు .....

PEEK FREAN

పీక్ ఫ్రీన్ ఇంగ్లీష్ బిస్కట్లు

ఇండియాకు తిరిగి రవాణాయగును.

నిరీక్షింపదగిన వస్తువులు



CARRERAS

STRAIGHT CUT

VIRGINIA

CIGARETTES

A COOL, WELL-BALANCED SMOKE

CS-13

జర్మనీకి ముఖ్య యుద్ధవస్తువులు

కొద్దిగా జపానునుండి సప్లయిచేయబడుచున్నవి

లండను, జూలై 22:—

జర్మను యుద్ధ యంత్రానికి కావలసిన ముఖ్యవస్తువులు కొన్ని ఇప్పుడుజపానునుండి కొద్దిగా చేరుచున్నవని ఆర్థిక యుద్ధమంత్రి సర్ డగ్లస్ ఈవాళ చెప్పెను. ఆ వస్తువులలో రబ్బరు బహుశా ఎక్కువగ నుండును. వాటికి బదులుగా జపాను బాల్ బేరింగులు, యంత్రపుపనిముట్లు దిగుమతి చేసుకొనుచుండవచ్చును. ఈ వస్తువులను జలాంతర్గాములలో గాక, దక్షిణఅమెరికా, దక్షిణాఫ్రికా చుట్టూ తిరిగివచ్చు సాధారణ నావలలో చేర్చుచుండిరి.

శత్రుదేశాలలోని ఆర్థికస్థితిగురించి ఆతడిట్లు చెప్పెను:—

రష్యాలో, పడమటి యెడారిలో జర్మనులు మిరుమిట్లు గొలుపు జయములు సాధించుట సివిలియనులకు సాధ్యమైనంత ఎక్కువగా సామగ్రిని తగ్గించి, యంత్రములను కాపాడు: పయం నిర్లక్ష్యంచేసి, జర్మనులను అనేక ఘోరటలు పనిచేయించుటవల్ల నే. సాధ్యమైనది. వచ్చే వసంతకాలానికి జర్మనీలో విషమస్థితి ఏర్పడగలదు. ఇప్పుడు రైళ్లు ఇంజనులు, బండ్లు, విస్తారంగా జర్మనీలో ఉత్పత్తి కావడం, వాటికి యుద్ధాయుగములతో సమానమైన ప్రయారిటి ఉండడం గనుపింపదగినది. జర్మను పైన్యానికి ఇప్పటికి కొరత కలిగిందంతా పొదరక్షలే. యోధులున్నది ఫ్రాన్సులోనే జర్మను సైనికులకు మిలిటరీ బూట్సుబదులు మామూలు బోట్లు సరఫరా చేస్తున్నారు.

చైనా ప్రతిఘటనను బలపరచుట

పసిఫిక్ యుద్ధసంఘంలో చర్చ

వాషింగ్టను, జూలై 22:—

ఈవాళ పసిఫిక్ యుద్ధకార్యనిర్వాహకసభ్యులు ప్రెసిడెంటు రూజ్వెల్టును శ్వేతభవనమున కలుసుకొన్నప్పుడు యుద్ధంలో చైనా ఏకీభవ్యాహరించవలెను. జపానుదండులపై చైనా ప్రతిఘటనను ఎట్లానిలబెట్టుట అనువిషయములు చర్చింపబడినవి.

"మా యుద్ధక్షేణుల రాకపోక మార్గములు మాకు ఏర్పడిన కొన్నిసమస్యలు చైనా పరిస్థితిని మా కు అనుకూలంగా మార్చుటలోని సాధ్యాసాధ్యముల గురించి నేను కౌన్సిలుకు వివరంగా తెలిపినాను" అని చైనా విదేశాంగమంత్రి డా॥ టి. వి. సూంగ్ రిపోర్టులతో చెప్పెను.

ప్రాముఖ్యమగు సమావేశం

పసిఫిక్ యుద్ధకార్యనిర్వాహకసభ నిర్మాణం తరువాత జరిగిన సమావేశాలలో గమనింపదగినవాటిలో ఇవాళటిది ఒకటి. చైనా తనకు సాధ్యమైనంత యెక్కువ బాగా యుద్ధంచేయుటకు చూచుటకు అనుకూలంపవలసిన పద్ధతులు ఆలోచింపబడినవి. పాముగ్రి ఎట్లాపంపవలెనో, ఎక్కడికి ఎంత ఎప్పుడు పంపవలెనో మాకు ఇప్పుడు తెలుసును. ఏమిసంభవించగలదో మాకు తెలుసును, అని న్యూజిలాండుమంత్రి నాష్ తెలిపెను.

క్రిటుపై బ్రిటిషు విమానము

కెయిరో, జూలై 22:—

క్రిటులో సూడా సముద్రతీరముపై పెద్ద బ్రిటిషు బాంబరు విమానములు బాంబు గావించి సామాన్యమగు రెండు శత్రునావలకు నష్టము కలిగించెను. ఒక పెద్దనావ సమీపముగా బాంబులు పడినవి.

భారతీయుల ఆశయాలు- బ్రిటను కార్మికపక్షం

మహాత్ముని నిర్బంధించి నిరోధవిధానాన్ని అమలుపరచునది కార్మిక ప్రభుత్వమే

డెయిలీహెరాల్డు బెదరింపులకు డాక్టరు పట్టాభి ప్రత్యుత్తరం

మచిలీపట్టణము, జూలై 22:—

వార్ధా తీర్మానమును నిరసిస్తూ బ్రిటను కార్మికసత్తువారి డెయిలీహెరాల్డు పత్రిక ప్రధాన న్యాయమునకు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి కీలికగా ప్రత్యుత్తరమును ప్రకటించారు.

"సంపాదక మహాశయా! మీరు భారత కాంగ్రెసు కార్యసంఘసభ్యులనుద్దేశించి అని సంబోధించారు గనుక నేనుకూడా మిత్రులనుసన్మిత్రుడా! అనే సంబోధిస్తాను. మీకు మేము ద్రోహము చేస్తున్నామని మీరు వ్రాసారు. బానిసగావున్నవాడు తన్ను పీడిస్తున్న క్రూరుడైన తన యజమానిపట్ల కృతజ్ఞతగలిగివుండుటకు యెన్నడైనా అంగీకరిస్తాడా? ఆలాగు అంగీకరించినయెడల యజమాని ఆ బానిసకు కలిగించే బాధయే దాని కారణమై వుండదా? మేమిప్పుడు ఏమి చేయగుచేశాము? ఇండియా స్వతంత్రదేశముగ వుండవలెనని మేము ముఖ్యముగా కోరుకున్నాము. దానికి మీ రంగీకరిస్తారే మో అని అనేక సంవత్సరములనుండి ఆత్యధికమైన తొరిమితో మేము నిరీక్షిస్తూ వున్నాము.

బ్రిటిషు కార్మికమంత్రులు ఇండియాకు ద్రోహము చెయ్యలేదా?

కార్మిక పార్టీకిచేరిన రామ్సేమెక్డొనాల్డు గారు తనకు ఇంగ్లాండులో ప్రధాన మంత్రి గాను ఆలివరు ప్రభువు వద్ద మంత్రిగాను పని చేయుండలేదా? వీరిద్దరు 1930 సం॥లో మాకు ద్రోహము చెయ్యలేదా? వారు ఇంకిరూలో చాలామంది నిస్సహాయ జయ కృత సంపత్తేదా? తరువాతనే కదా వారు నిష్కళంక బుద్ధితో కాకుండా మొదటి రౌండు టేబిలు సభను జరిపారు? ఆటుపిమ్మట మరి 2 సారులు కూడా వారు రౌండు టేబిలు సభలను జరిపారు. ఈ సభలవల్ల యేమీ లాభము కలుగదని చివరకు వారు తెలుసుకొన్నారు అందువల్ల ఆ ప్రయత్నమును వదులుకున్నారు.

మీ పార్టీవారు కూడా యింపీరియలిస్టులే

మీరు వార్ధా తీర్మానమును సరిగా వ్రాశారు. బ్రిటిషు కార్మిక పార్టీ వారు ఇండియాకు మిత్రులని మీకీ వ్యాసములో వ్రాశారు. మీరా ఇండియాకు నిజమైన స్నేహితులు? ఇండియాకు నిజమైన స్నేహితులు ఇండియాలో తప్ప మరెక్కడా కూడా లేరు. రష్యాలోను, చీనాలోను, అమెరికాలోను బ్రిటనులోను బ్రిటిషు లేబరుపార్టీలోను కూడా ఇండియాకు నిజమైన స్నేహితులు లేరు. క్లయివుడను వర్గమునకు చేరిన ప్రభువుల కందరికి సామ్రాజ్యకాంక్ష యెంత ప్రబలముగా వున్నదో, బ్రిటిషు లేబరుపార్టీ వారికి కూడా అది అంత ప్రబలముగానే వున్నది. ఈ ప్రభువుల తెగవారికి గర్వము వల్ల దృష్టి మందగించింది. 1920 లో నాగపూరులో కల్నలు నెడ్జీవుమా గారికి మేమీ విషయమును మిక్కిలి స్పష్టముగనే తెలిపి వున్నాము.

యాంత్రిక యుగధర్మము

విప్లవము ముగియగానే నిరంకుశ (డిక్టేటరు) పరిపాలనము లేర్పడుట యన్నా, మొదట ప్రజాప్రభుత్వవారు లనబడేవారందరు చివరకు సామ్రాజ్యవాదులుగా మారుట యన్నా యాంత్రికయుగముయొక్క ముఖ్య ధర్మములే. దీనికి బ్రిటిషులేబరు పార్టీలో వున్నన్ని నిదర్శనములు మరే పార్టీలోను కూడా లేవు. ఒక సంవత్సరంలో బ్రిటనులో పండే పంట ఆదేశంలో ప్రజలకందరికి తిండికి సరియైనదివారాలకు మాత్రమే సరిపోతుంది. తక్కిన 47 వారాలకు సరిపడే తిండిని సమకూర్చుటకు వారు బ్రిస్టను ఇతరమును విస్తారముగా గనులలో నంచి తమ పరిశ్రమల ఉత్పత్తి విక్రయముల ద్వారా జీవిస్తున్నారు.

గాంధిమహాత్ముని పక్షమున మీరు వాదించిరా?

గాంధిమహాత్ముని యోగ్యతలను గురించి బ్రిటను జేశీయులనే న్యాయస్థానములో లేబరు పార్టీవారు వాదించారని మీరు వ్రాశారు. ఇది కూడా నిజముకాదు.

బ్రిటనులో జాతీయప్రభుత్వ మనబడే ప్రభుత్వము వారి పుత్తరువు పకారమే ఇండియాలో అధికారులు 1930 లో గాంధిమహాత్ముని అరెస్టుచేశారు. మీపార్టీవారుకూడా ఆ జాతీయప్రభుత్వములో చేరారు.

మీ పార్టీకి ప్రధాననాయకుడుగావుండిన రామ్సేమెక్డొనాల్డుగారే బ్రిటనుకు ప్రధాన మంత్రి అయినాడు. ఆయన ప్రధానమంత్రి గావున్నప్పుడే అనగా 1932 లో గాంధిమహాత్ముని రౌండు టేబిలు సభకు రాకుండ అరెస్టు చేశారు. మరి జనులసొమ్ములకొరకై తన ప్రాణములపర్వించుటకుకూడా సంసిద్ధుడై గాంధిమహాత్ము డెప్పుడే నిరాహారదీక్ష పూనాడు. దీనికికూడా బ్రిటనుదొరతనమువారే బాధ్యులు. మీ నాయకులు చేసిన పనులనుబట్టి మీపార్టీవారికి మాపట్ల గల దుర్భావమును మేము నిర్ణయించుకూడదు. మీ రనగలరా? మీ రిదివరకు చేసినట్టిపనులు చేయబోయే పనులు, యిటుపైని చేసేపనులు వీటినిబట్టే మీపట్ల మాకు గౌరవము విశ్వాసము యేర్పడుతాయి.

ఇండియాలో సామాన్యప్రజల దుస్థితి

ఇండియాలో కష్టపడి పనిచేసే జీవించవలసిన కోట్లకొలది ప్రజలదుస్థితి భారతనాయకులకంటే తనకే బాగాతెలుసునని వెనక రాబర్టు బ్రౌనింగు గారు చెప్పారుగదా అది నిజముకాదు. భారతనాయకులందరు మొదట గ్రామాలలో నివసించినవారే, జనసామాన్యమునకు చేరినవారే గనక జనసామాన్యముయొక్క దుస్థితిని భారతనాయకులు తెలుసుకో గలిగినంత బాగా విదేశీయు లెవరున్నూ కూడా తెలుసుకోజాలరు.

మీరు గర్వపడనక్కరలేదు

మేమిదివరకు మీ రేర్పరచిన బదులలో మీరు నేర్పిన విద్యనంతను నేర్చుకొన్నాము. ఇప్పుడు దానినంతను మీరు మరచిపోవుటకు గట్టి ప్రయత్నమును చేస్తున్నాము. మీపార్టీకి బ్రిటనులో స్వల్పమైనా పలుకుబడి లేదు మీరు బ్రిటనులో ఇండియాదేశపక్షమున వాదించుటలేదు. అందుకు మీరు గర్వపడనక్కరలేదు.

ఇండియా కిదివరకే నీచతమమైనస్థితి కలిగింది. దీనికంటే అధికమైన నీచస్థితిని యిండియాకు మేమేలాగు కలిగించగలము?

మిత్రమండలి ఆశయాల గొప్పతనం

"మిత్రమండలివారి ఆశయములు మిక్కిలి గొప్పవి. భారతీయుల జాతీయాభిమానము మిక్కిలి నీచమైనది. వీటికి రెండింటికినల భేదమును భారతనాయకులు గుర్తించగలిగి వుండలేదు" అని మీరు మామీదనిందమోపారు దీనికి మేమంగీకరిస్తాము. మిత్రమండలివారి ఆశయములు మిక్కిలి గొప్పవి కావనుటకు మొదట చేయబడిన అట్లాంటికుఛార్టరున్నూ, అట్లాంటిఇండియాకు వర్తించదని చర్చిలుగారటం పిమ్మట అధికారపూర్వకముగా చేసిన ప్రకటనయున్నూ ముఖ్యనిదర్శనములు కావా? అటుపిమ్మట ఇంగ్లాండు రష్యాదేశములకు జరిగిన సమంబడికలో చర్చిలుగారి వ్యాఖ్యానమునకు రష్యాప్రభుత్వప్రతినిధి మాల్టావుగారుకూడా అంగీకరించి దానిలో సంతకము చేయలేదా? దీనినిగురించి నిర్ధారణగా యేమీ చెప్పకుండా అమెరికా ప్రభుత్వమువారు తమకోర్కెలకు తాళాలు వేసుకోలేదా? తాము తప్పనిసరి చేస్తున్నట్లు వారి మనస్సాక్షి వారి నిందిస్తూ వుండకపోవునట్లనే గదా వారు వర్తనమును వహించారు?

శ్రీ సత్యమూర్తిగారు

మద్రాసు, జూలై 22:—

లండను డెయిలీహెరాల్డు కాంగ్రెసు వైఖరిపై చేసిన వ్యాఖ్యపై శ్రీ సత్యమూర్తి గారొక ప్రకటన జేయుచు భారతీయులపై దొలగియుండే గోరుట లేదనియు, శత్రువుపై పోరాడగోరుచున్నారని, ఈ యుద్ధంలో విజయం సంభవించటమంటే భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్య మిచ్చినట్లే అని, బ్రిటిషు కార్మికపక్షంవారికి గ విశ్వాసమే మాకున్న లోపడవలెనని లోరుచున్నామని చెప్పిరి. డెయిలీహెరాల్డు భారతీయులమిత్రు మంటూ మోసంచేసింది. అందుకనే మిత్రులబారినుండి గూడా తప్పించవలెనంటారు. కాంగ్రెసును విమర్శించి లాభంలేదు. ఏమైనా నిర్మాణ సూచన చేయవలెను. బ్రిటిషు ప్రభుత్వం స్వాతంత్ర్యం యివ్వకుంటే కాంగ్రెసు స్థిరంగా ఉండజాలదు.

బి. యస్. యస్. సి. పరీక్షా ఫలితాలు

1942 జూలైలో బి. యస్. యస్. సి. పరీక్ష రెండవభాగమునకు హాజరైన అభ్యర్థులందరును కృతార్థులనట్లు మద్రాసు విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు గారు చెప్పుచున్నారు.

నా అనుభవంబట్టి మీరు నేర్చుకోవలసింది

—(*)—

భావస్వాతంత్ర్యం చర్చస్వాతంత్ర్యం విలువ

విద్యార్థులకు సి. ఆర్. ఉద్బోధ

చెన్నపురి, జూలై 23:—

'కాంగ్రెసులోంచి రాజీనామా నిచ్చాక నాలో మార్పేమి కనుపించలేదేమంటే నేను పక్కా మక్కీలకు చలించేవాణ్ణిగాను. ఎవరైనా కుట్టాణ్ణి బల్లోంచి సంపినేస్తేవాడి అవస్థ పేరుగా ఉంటుంది. నేను ఖైదునుండి తిరిగి వచ్చిన పాతకాపునన్యాను. నా అనుభవాల్ని సూర్చి మీరు నేర్చుకోవలసింది భావస్వాతంత్ర్యం, చర్చా స్వాతంత్ర్యాల విలువ' అని శ్రీ సి. రాజగోపాలాచారి గారు సన్న సాయంత్రం తాంబరం క్రిస్టియన్ కాలేజి విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం సలుపుతూ చెప్పారు.

స్టూడెంటు యౌవనమును ఆలికున్నిగా రక్షకుడవహిస్తూ దేశంలో ఎందరో ప్రతిభాశాలు లున్నారుగాని రాజగోపాలాచారి ఒక్కడే ఉన్నాడు.

రాజాజీగారు తన ఉపన్యాసంలో ఇట్లు చెప్పిరి:—

జాన్ స్టూయార్టు మిల్ అనేజయన 'లిబర్టీ' అనేపుస్తకం వ్రాశాడు. ఆయ నేం చెప్పాడంటే సోక్రటీస్ ఆకాలంలో చాలా తెలివైనవాడే. అయితే ఏం. పశ్చదశకురాని విద్యార్థుల మనస్సులకలుషంచేశాడని అతన్ని అప్పటి న్యాయమూర్తులు దండించారు. వాళ్లు చేసిందితప్పని మనం ఇప్పుడనుకోవచ్చు గాక; కాలప్రవాహాన్నపడి కొట్టుకుపోవటం భావస్వాతంత్ర్యం లేకపోవటం ఎంతప్రమాదమో అందుకోసం చెపుతున్నాను. యేసుక్రీస్తు సందర్భంగూడా అల్లాంటిదే.

మనుష్యుల తరహాలు

భగవద్గీతలో 18 వ అధ్యాయంలో మనుష్యుల మనస్తత్వాలను గూర్చి చర్చింపబడ్డది. భిన్నత్వంలో ఏకత్వం చూచేవాడు ఉత్తమపురుషుడు. రంధ్రాన్వేషణులు మధ్యమతరకం. తాము చెప్పేదేగాని ఇంకోళ్లు చెప్పేమాట చెవినిపెట్టనివాళ్లు మూడోరకం వాళ్లు. ఎడ్లబండిలోంచి ఒకమనిషి దిగాడంటే బండినడపటానికి బరువైనపుడు మెట్ట ఎక్కడానికనే అవసరమైతే. అది వాళ్లు గ్రహించలేరు. ఉత్తమపురుషుడు బండికి దిగినవాడికి ఉండేసంబంధం గమనించగలుగుతాడు. కాకపోతే బండిదారి బండిదే. రాజకీయవేత్త దారి రాజకీయవేత్తదే. రెంటికీ సామ్యత చేయుంటాడు.

రష్యా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

ఉపయోగించుకొన వీలులేక పోవుటచే, దానికి కొంత ఉత్తరముగా నొక బల్లకట్టు కట్టుకొనిరి.

నూతన ఘట్టము ప్రారంభమైనది

లండన్, జూలై 22:—

వరోనెజ్ ప్రాంత యుద్ధములో నొక ఘట్టము ముగిసి, నూతనఘట్టము ప్రారంభమవుచున్నదనియు, రంగమునందలిట రష్యా విమానదళము చాల చురుకుగా పనిచేయుచున్నదని యుద్ధరంగమునుండి ప్రవదాపత్రికకు వార్త వచ్చినది. ఈవార్తనే బుధవారము ఉదయము మాస్కో రేడియో ఉల్లేఖించెను.

కూబిషెవులో విమానదాడి హెచ్చరికలు

కూబిషెవ్, జూలై 22:—

నేటి ఉదయము కూబిషెవ్‌లో రెండు విమానదాడిహెచ్చరికలు జరిగెను. మొదటిది రాత్రి రెండు గంటలకు జరిగెను. శత్రు విమానములు వెళ్లిపోయినట్లు రెండుగంటలైనతరువాత అనగా నాలుగు గంటలకు హెచ్చరిక జరిగెను. రెండవహెచ్చరిక ఉదయం 9 గంటలకు జరిగెను. కొద్దిసేపటికే విమానములు వెళ్లిపోయినట్లు మరల హెచ్చరిక జరిగెను.

తూర్పు ప్రష్యావైపు రష్యా విమానదాడి

లండన్, జూలై 22:—

మాస్కో రేడియో ఈ క్రిందివిధముగా చెప్పెను:—

గత శుక్రవారరాత్రి సోవియటు విమానములు తూర్పుప్రష్యాయందలి కోనిగ్సబర్గుపై దాడి గావించెను. ఒకవారములో నిది రెండవదాడి. వాతావరణము బాగుగా లేకపోయినప్పటికి రష్యావారు వనరమునందలి పైకి, పారిశ్రామిక లక్ష్యములపై దాడులు గావించిరి. 6 చోట్ల మంటలు పైకిలేచెను. నాల్గుచోట్ల పేలుళ్లు జరిగెను. గత శుక్రవారము జరిగిన మొదటి దాడిలో 38 మంటలు లేచెను.

రష్యాలో జర్మనుల అత్యాచారములు

మాస్కో, జూలై 22:—

స్మోలెన్స్కు ప్రాంతమునందలి లిబిట్సా గ్రామములో జర్మనుసైనికులు 20 ఇండ్లను తగులబెట్టి, 270 స్త్రీలను, పిల్లలను, ముసలివారిని చంపివేసిరి.



గెల్వుడు

మొదటి బహుమతి రు. 10,000

చిక్కులలో నున్న సోదర, సోదరీమణులకు తోడ్పడుడు

అంతేగాక

ఒకటి, రెండు, మూడు, నాల్గు తప్పుల యెంట్రీలకు కన్‌సొలేషన్ ప్రైజులు రూ. 10,000

ఈ సంస్థ ప్రభుత్వము, రెడ్‌క్రాస్ సొసైటీ, కాంగ్రెస్ హిందూమహాసభ, ముస్లీంలీగ్ తదితరుల పనిజేయుచు, వాటినుంచి కొంత మందిని నియమించి, వారిచే సదరు రిలీఫ్ ఫండుకు పంపకము జేయించును.

అన్ని సరియైనసొల్యూషను 1942 సం॥ ఆగస్టు 18 వ తేదిన ప్రకటింపబడును. ఆంగ్ల దినపత్రికలన్నియు సదరు సొల్యూషనును ప్రకటింపప్రార్థన.

రక్షణార్థులకు, కాండిడేటులకు సాయము అవసరమైనంతకాలము యీపోటీ సాగింపబడుచుండును. కాని యీపోటీలో పాల్గొనదలచినవారు, యీదిగువ అడ్రసునకు, బహుమతులను, చందాలను పంపవలసినదిగా విన్నపూర్వకముగా ప్రార్థించుచుంటిమి.

నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, ఇవాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఒక అపూర్వమగు పోటీ.

ఈ సదుద్యమమునకు తోడ్పడి, మంచి బహుమతులను పొందుడు.

యిక్కడకు కత్తిరించిగాని లేక తెల్లకాగితముమీదగాని పంపుకొనుడు.

Competition No 102.

ఎంట్రీ ఫారము



పిల్లలకు

ఖాళీలు పూరించు పోటీ.

ఆ ఖరు తేదీ 15-8-42

పూరించు విధము:

1. అంకెలు, 1,2,3,4,5,6,7,8,9,0
2. ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.
3. ఖాళీగానున్న స్థలమును ఒకసంఖ్యతో నింపవలెను. ఆసంఖ్యకు యిరుప్రక్కల నున్న సంఖ్యతో కలిపినచో మొత్తముపంక్తి వరకు రావచ్చును, గాని అవచ్చు సంఖ్య సరిసంఖ్యగా మాత్రముండవలెను.

అన్ని సరియైన స్థిల్లుసొల్యూషనుతో సరిపోవునట్లు సరియైన ఖాళీస్థలములో సరియైన అంకెను చేయగల సామాన్యపునిజ్ఞానము మీకు రూ. 10,000/-ల మొదటి బహుమతి సంపాదించును. 1, 2, 3, 4 తప్పుల ఎంట్రీలకు రూ. 10,000/-ల కన్‌సొలేషన్ ప్రైజు యివ్వబడును.

పేపరులలో పూర్తిచేసిన, లేక అసంపూర్తి ఎంట్రీలు ఆమోదింపబడవు. పోయిన, తప్పిపోయిన, లేక ఆలస్యమైన ఎంట్రీలకు యీసంస్థకి బాధ్యతలేదు. గెల్వొందు పోటీదారుడు ఒక్క బహుమతిమాత్రమే పొందును. బహుమతుల మొత్తము దాదాపు వసూళ్లపై ఆధారపడియుండును. ఈసంస్థ యీచివయములో ప్రకటించిన నిబంధనలకు పోటీదారుడు కట్టుబడియుండును

ది నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, యివాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఈ సంస్థ యీపత్రికలలో నియమించిన మరతులకు, బహుమతులకు బద్ధులై నేను యీ పోటీలో పాల్గొనుచున్నాను. యీసంస్థయొక్క తీర్మానమే నాకు శిరోధార్యమైనది.

సంతకము .....

పూర్తి చిరునామా .....

ప్రవేశ రుసుము ఒక్క ఎంట్రీకి ఒక్క రూపాయి.

రుసుము యం. ఒ లేక, పోస్టల్ ఆర్డరు లేక ఆఫీషియల్ రశీదు నెంబరు.....

.....



యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

ఉచితము! ఉచితము! ఉచితము!

ఆటోమాటిక్ రిపీటర

దొంగలను, అడవిమృగములను బెదరించు ఆటోమాటిక్ రిపీటరు. ఎట్టికష్టము లేక ఆరుపర్యాయములు స్రేలును, నిజమైన రివాల్వరువలె బ్రహ్మాండమైన ధ్వని నేయును, స్రేలునప్పుడు నవ్వులవచ్చును. అడవిమృగములను, పక్షులను బెదరించుట కుపయోగపడును. లైసెన్సు అవసరములేదు. ఉచితముగా 37 గుళ్లతో సహా నెం. 7777 వల రు. 4/8/- ఉచితముగా 45 గుళ్లతో నెం. 8888 వల రు. 5/13/- ఉచితముగా 55 గుళ్లతో నెం. 9999 వల రు 6/12/- వేరే నెయ్యిగుళ్లు రు. 3/- బెల్టు, కేసు రూ. 1/8/- మూసె రూ. 0-6-0 పోస్టేజి అధికము. 3(2 94)

ఉచితము: ప్రతి పిస్టలుతోను మా లండన్ న్యూస్లెట్టు ఒక తులం, ఒక ఫ్రాన్సీ మ్యూజిక్ చేతిగడియారం ఉచితంగా యివ్వబడును. ఒకసారి రెండు పిస్టలులను కొనువారికి మూడు ఫ్రాన్సీ "న్యూజిక్" రిస్టువాచీలు, 3 తులముల లండన్ న్యూగోల్డు, పోస్టేజి ఉచితము.

AMERICAN PISTOL SUPPLIERS (A. Pt. M.)
Post Box 232, LAHORE.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.